విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 58-00
6 నెలలకు	22-00	29-00
3 నెలలకు	11-25	14-50
నెలకు	3-75	5-00

VISALAANDHRA Phone 5301

ఉదయం

★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703045 703118

సంపుటి 19 సంచిక 277 | విజయవాడ 29-12-1969 సోమవారం | 6 పేజీలు 12 పై.

సత్వర విముక్తి చర్యలకై దళితవర్గాల పత్రికి

అజాద్‌నగర్, డిసెంబరు 28

ఖ్యాతి పొందుతున్న దళితవర్గాలు తమ విముక్తికై చర్యలు తీసుకునేటట్లు పాలకవర్గమైన కాంగ్రెసును, ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయగలదని ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కుల, మత తత్వాల నిరోధానికి సాంస్కృతిక పరివర్తన

అవసరమని బొంబాయి కాంగ్రెసు మహాసభలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగం

అజాద్‌నగర్ (బొంబాయి), డిసెంబరు 28

సాంస్కృతిక పరివర్తన జరిగినపుడే కుల, మత, ప్రాంతీయ ఉద్రిక్తతలు అంతమౌతాయనీ అందుకు ప్రస్తుత ఆలోచనా ధోరణిని తొలగించి శాస్త్రీయ పద్ధతుల్లో ఆలోచించాలని, అప్పుడే గాంధీజీ ఆశించిన నూతన మానవుడు ఆవిర్భవిస్తాడని బొంబాయి ప్లీనరీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటించారు.

శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగం ఈ కింది విధంగా వుంది:

"దేశంలోనూ కాంగ్రెస్ అతి క్లిష్ట దశలో వున్న ఈ సమయంలో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకొని, నాపట్ల విశ్వాసం వుంచినందుకు మీకు నా కృతజ్ఞతలు. నాకు మీ అందరి సంపూర్ణ సహకారాలు లభిస్తాయని ఆశిస్తున్నాను.

సంస్థలో అంతర్గత ప్రజాస్వామ్యం విరాజిల్లుతుంది. పెద్దలారా! పోరాటాలు ఉధృతమైనవి. అనుభవరీత్యా మనకు తెలిసిందే. సంస్థలని అన్ని స్థాయిల్లో ప్రజాస్వామ్య పద్ధతులు పునరుద్ధరించుకోవాలి.

మన కనుచూపు అంధోళన కలిగించే విధంగా కాంగ్రెసు సంస్థను బలిపీఠానికి సమీకరించుకోవటం అందరికీ తెలిసినదే. ఇది వివిధ పరిణామాలకు దారి తీసేదిగా కనిపిస్తోంది.

మనకు కలిగిన అనుభవాలు మనకు ఒక పాఠం నేర్పాయి. ఇకనైనా మనం మేలుకోకపోతే మనం సమూలమైన మార్పులు తేవడమో లేక చివరి పోవడమో అనే దశకు కాంగ్రెస్ చేరుతున్నది. మన సిద్ధాంతాలకు కట్టుబడి వున్నవారికి ద్వారాలు ఎప్పుడూ తెరచివుంటాయని ఆధ్యక్షుణ్ణి నిలా ఎన్నుకొనినపుడు చేసిన ప్రకటనలో నేను పునరుద్ఘాటిస్తున్నాను దక్కన యిదే ఐక్యత ప్రాతిపదిక.

ఈ దశలో కాంగ్రెస్ సంస్థకొరకు తపించే వారిలో నేనొకడ్ని. అన్ని రాజకీయ పార్టీలు యిటువంటి పరిణామానికి చేరుకున్నాయి. పార్టీల అంతర్గత పద్ధతులు రాజకీయ విధానాలు దారి తప్పితే యిటువంటి పరిణామానికి నేను స్వాగతం చెప్పుతాను. మన సిద్ధాంతాలలో నమ్మకమున్న ప్రగతిశీల శక్తులన్నీ మన సంస్థలో చేరిపోయేందుకు రావలసిందిగా యిటువంటి పరిణామాన్ని నేను విశదీకరిస్తాను

బొంబాయి ప్రాధాన్యత

ఇక్కడే 83 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పుట్టింది. బోంబాయి లీగలో చేరిపోవటం నేడిగా 1911 డిసెంబరులో శ్రీమతి నీలిమెంటు రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడే. 1934 లో డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కాంగ్రెస్ స్వర్ణోత్సవాలు జరుపుకున్నదీ యిక్కడే. 1942 లో "క్విట్ ఇండియా" అని మహాత్మా గాంధి యిచ్చిన విప్లవాత్మకమైన పిలుపు యిక్కడే అన్నటికంటే ఎక్కువ రాజకీయ రంగంలో కాంగ్రెస్ ఆధిక్యాన్ని నిరూపించింది.

1947 లో అధికారం, పార్టీకంటే ప్రజల్వాళికి మారినపుడు నూతన పరిస్థితులకు సమాధానం చెప్పటం జరిగింది.

(మిగతా 6 వ పేజీలో)

సిండికేటు, జనసంఘాల సిద్ధాంతం ఒకటే

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ

అజాద్‌నగర్, డిసెంబరు 28

సిండికేట్ కాంగ్రెసు, జనసంఘ్ చేసిన తీర్మానాల ఆలోచనాధోరణి, సిద్ధాంతాలు ఒకే విధంగా వున్నాయని గుజరాత్ ప్రతిపక్షనేత్రి ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ చెప్పారు.

గుజరాత్ రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందన్న సిండికేటు నాయకుల విమర్శ కేవలం అబద్ధ ప్రచారమని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్‌లు జన్మించిన ఆ రాష్ట్రానుండి యీ అబద్ధపు ప్రచారాలు జరుగుతుండటం విచారకరమని ఆమె అన్నారు.

కేంద్రం కొన్ని రాష్ట్రాలను సమృద్ధితోనే చూస్తుందని, ప్రతిపక్ష రాజకీయపార్టీలు అధికారంలోవున్న కేరళ బెంగాల్‌కుగూడ సహాయం చేస్తుందని ఆమె అన్నారు.

పూర్వపురాష్ట్రాల పరిపాలన నాగిందిన విధంగా కాంగ్రెసును తమ చెప్పుచేతుల్లో వుంచుకోవాలని కొందరు గుజరాత్ నాయకులు ప్రయత్నిస్తారని ఆమె విమర్శించారు.

కొందరు సిండికేట్ నాయకులు తమ స్వప్రయోజనాల్ని నిష్టగొట్టాలని బెంగుళూరు సమావేశంలో కుమార్ తనలు సాగించారని అన్నారు. వారు ఇంకా విషయంలో [illegible] తమ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వుండగా జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో గలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని ప్రతిపక్ష కాంగ్రెసు ప్రయత్నిస్తుందన్నారు. సోషలిజం, మతరహిత సిద్ధాంతాన్ని వ్యతిరేకించే పార్టీలతో వారు చేతులు కలపటం తమకు ఆశ్చర్యంగా వుందన్నారు.

కాంగ్రెసులో చీలికరాకుండా జాగ్రత్తలు తీసుకోగలనన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా వుండటమే పార్టీలో మార్పులు రావలెనన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీజి సర్వజనీనమైన కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ కాంతిలాల్ షాయిగా ప్రధాన మంత్రికి స్వాగతం పలికారు.

మైసూరు ప్రతినిధులతో

మైసూరు ప్రతినిధులు సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రసంగించారు.

మైసూరు ప్రతినిధులతో దాదాపు పదిహేనుమంది ప్రజలు యీ సమావేశానికి హాజరయ్యారు. మైసూరు కు రెండున్న 100 సంవత్సరాల తరువాత అమెకు దక్కిన వేగం

విశేషమైన స్వాతంత్ర్య సముపార్జనకోసం జరుపుకుంటూన్న స్వాతంత్ర్య పోరాటం కొనసాగుతున్నదని తమ ప్రసంగంలో ప్రధాన మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలవారికన్నా మైసూరు కాంగ్రెసు వాదులు అధిక కష్టాలను ఎదుర్కొన్న వలనిన అవసరం వుందని ఆమె అన్నారు.

మైసూరు కాంగ్రెసు అడ్‌హాక్ కమిటి అధ్యక్షులు శ్రీ దేవరాజ్ ఉర్స్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తమిళనాడు, పాండిచ్చేరి ప్రతినిధులు సమావేశంలో ప్రధాని ఎలాంటి ప్రసంగం చేయలేదు. వారితో కలసి ఫోటోలు మాత్రం తీసారు.

టి. టి. కె. కుమారుని మృతి

మద్రాసు, డిసెంబరు 27

శ్రీ టి. టి. కృష్ణమాచారి, కుమారుడు ఏజర్ టి. టి. రాఘవన్ నేడిక్కడ కొద్దిపాటి అస్వస్థత తర్వాత మరణించారు. ఆయన వయస్సు 48 సంవత్సరాలు మాత్రమే.

ఈ కారణం వల్లనే ఆయన బొంబాయి సభలకు హాజరు కాని విషయం పాఠకులకు విదితమే.

సంతాప సందేశం

బొంబాయి, డిసెంబరు 28

ప్రధానమంత్రి ఇందిరాగాంధి మాజీ ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి పుత్రుడు మరణించిన సందర్భంగా, ఆయనకు సంతాప సందేశం పంపారు.

విషయ నిర్ణాయక సభ చర్చల ముగింపు

బొంబాయి, డిసెంబరు 28

శాస్త్రీయ సాంకేతిక సిద్ధాంతాన్ని తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం, కాంగ్రెసు విషయ నిర్ణాయక సభ గత రెండు రోజులుగా జరుపుతున్న చర్చలు నేటితో ముగిశాయి.

సాంకేతిక, విద్యా శాస్త్రాలపై ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని కాంగ్రెసు పార్టీ విషయ నిర్ణాయక కమిటీ ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించింది.

పరిశోధన పరిధి కాలపు మరియు అభివృద్ధికి విశాలమైన అంతర్జాతీయ దారులు అనే అంశంలో ఒక శాతం కన్నా తక్కువ కాకుండా కేటాయించవలసిందిగా తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

విద్యామాత్ర సాంకేతిక శాస్త్ర సమాచారాలను వినియోగించుకునేందుకు దీర్ఘకాల స్వల్పకాల ప్రణాళికలను రూపొందించవలసిందిగా తీర్మానంలో కోరారు.

ప్రభుత్వం కేటాయించే నిధి లేకనే, సాంకేతిక, విద్యా శాస్త్ర అభివృద్ధికి, నూతన ఉత్పత్తులను కనుగొనేందుకు ప్రభుత్వరంగ సంస్థలు, ప్రయివేటు రంగంలో పెద్ద పరిశ్రమలు తమ వ్యాపారంలో కొంత భాగాన్ని కేటాయించాలని ఆ తీర్మానంలో కోరటం జరిగింది.

రేపటితో బొంబాయి సమావేశం ముగింపు

బొంబాయి, డిసెంబరు 28

బొంబాయి కాంగ్రెస్ మహాసభ కార్యక్రమాలు రేపటితో ముగిస్తాయి. ప్లీనరీ సమావేశం ముగిసనగానే సభ కార్యక్రమాలు సమాప్తి అవుతాయి

నామినేషన్ పత్రాల ఉపసంహరణకు గడువు పొడిగింపు

కార్యవర్గ ఎన్నికలకు

అజాద్ నగర్, డిసెంబరు 28

కాంగ్రెసు కార్యవర్గానికి జరగనున్న ఎన్నికలకు నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించే గడువు ఈ రోజు రాత్రి 9 గంటల వరకు పొడిగించినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీ యస్. డి. శర్మ ప్రకటించారు.

పోటీ చేస్తున్న అభ్యర్థుల కోరికపై గడువును పొడిగించినట్లు ఆయన తెలిపారు

ఎక్కడగానూ ఎన్నికలు జరగటానికి అవకాశం లేదు. ఎన్నికలు అవసరమైన ఎత్తులో రెండు రోజుల 9 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతాయని శ్రీశర్మ ప్రకటించారు.

ఈ విధంగా ఉపసంహరణ గడువును పొడిగించటం గత రాత్రినుండి ఇది పదవసారి నామినేషన్లు దాఖలుచేసిన 88 మందిలో ఈ రోజు సాయంత్రం వరకు గుండుగురు అధికారి వార్త ప్రకారం 8 మందిమాత్రం ఉపసంహరించుకున్నారు.

రాజకీయ తీర్మానం ఏకగ్రీవ ఆమోదం

అజాద్‌నగర్, డిసెంబరు 28

సిండికేట్ కాంగ్రెస్ పరిధిలోనే పార్టీలో దురాక్రమణలు జరిగినందుకు సిండికేట్ ఉపసంహరణ నిర్ణయం సరియైనదని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠి రాజకీయ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అన్నారు.

కొత్తదనం జోడించ అనంతరం రాజకీయ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానాల అమలుకు పార్టీ కృషిచేయడంతో పాటు ప్రజల జీవనంలో నవయుగానికి పునాదులు వేయగలదని ఆయన అన్నారు.

అధ్యక్షుడు పత్రికలు వ్యతిరేకంగా పార్టీలో ఒక వర్గం ఉన్న కారణంగా యిసారి సమావేశం కాలేదు అని చెప్పారు

10 అంశాల కార్యక్రమంలోని సంక్షేమ పథకాలను అమలుజరుపుతామని పక్షంలో ప్రస్తుత సమాజం మనదేనని కాంగ్రెసు గుర్తించింది. మాజీ ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ లాటి నాయకులు దీనికి వ్యతిరేకం అని శ్రీ త్రిపాఠి తెలిపారు

సంస్థలుంచి వైదొలగి గాంధీనగర్ సభలో కాంగ్రెసు నాయకులను విందిందనమే కార్యక్రమంగా పెట్టుకున్నారని అన్నారు.

జాతికి సరైన నాయకత్వం యివ్వగలిగింది కాంగ్రెసు పార్టీయేనని. ప్రస్తుత పరిణామాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే జాతి చెడిపోయేదని ఆయన చెప్పారు.

పార్టీ పైనగాని, ప్రభుత్వం పైనగాని పట్టుగలిగివుండి దేశ ప్రగతిని అడ్డగించే దుండగీళ్లతో పార్టీని వదిలి వెళ్ళినవారు వ్యవహరించారని ఆయన అన్నారు.

ప్రధానిని పార్టీనుండి తొలగించటం, ప్రధానిని ఎన్నుకున్న వారిని అవమానపరచటమే నని ఆయన అన్నారు.

పార్టీని వదిలి వెళ్ళిన వారి గురించి ఆలోచించే అవసరం లేదు. వారిపై దురాలోచనలు చెయ్యకుండి అని శ్రీ త్రిపాఠి అన్నారు.

ప్రజాస్వామ్యం, సహ్యశీలత, సోషలిజంపై నమ్మకమున్నవారు కాంగ్రెసులో కలవండి. వీరిని వాంఛించనివారు మన అభివృద్ధి విరోధక పార్టీలైన జనసంఘ్ స్వతంత్రపార్టీలతో పొత్తు పెట్టుకున్న రెండవ గ్రూపులో చేరండి అని ఆయన స్పష్టపరిచారు.

జవహర్‌లాల్ నెహ్రూ దుర్మార్గ అయినందువల్ల కాకుండా జాతిని చీకటినుండి వెలుగులోకి నడిపే దార్శనిక అయినప్పటి వారికి నందువల్ల ప్రజలు గౌరవిస్తున్నారని ప్రధాని సూచిస్తుంది అయిన చెప్పారు.

పార్టీ తీర్మానాలు అమలుపెట్టినంతవరకు బహిరంగపుండి. అని అమలుపెట్టే ప్రయత్నాలు ప్రారంభంగానే నాయకత్వంలోని ఒక వర్గం తమపై దాడి ప్రారంభించిందని తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

పార్టీ సమర్థవంతంగా పనిచేయకుండా అడ్డంకిగావున్న నాయకత్వంలోని ఒకవర్గం నిష్క్రమించటం మంచి పరిణామమని ఆయన అన్నారు.

పార్టీ చీలిపోకుండేందుకు చాలా మంది విశ్వసిస్తున్నారు. నేను అందులో ఒకణ్ణి కాను. అయితే తిరిగి చేరదలచుకున్న వారికి ద్వారాలు తెరచి వుంచాలని అన్నారు.

టి. టి. కృష్ణా ఆరోపణలు

పన్ని అభివృద్ధి నిరోధకులకు స్థానమివ్వకూడదని శ్రీ టి. టి. కృష్ణా అంగీకరించారు. తమ రాష్ట్రం కమ్యూనిస్టుల నియంత్రణలో క్రింద అణగిపోతున్నదని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రజలకు బొంబాయి సమావేశం ఏమిసందేశమిస్తుందని ఆయన అన్నారు.

స్వతంత్ర, జనసంఘ్ పార్టీలతో సిండికేట్ పొత్తుపెట్టుకున్నందువల్ల కమ్యూనిస్టులతో సహకరించాలని శ్రీ వందదికే యాదవ్ సూచించారని తెలియ వచ్చిందని ఆయన అన్నారు. ఆ విధంగా కాంగ్రెస్

(మిగతా 5 వ పేజీలో)

అజాద్‌నగర్‌లో ఇద్దరు అరెస్టు

అజాద్ నగర్, డిసెంబరు 27

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పర్యటనలు జరుగుతున్న వేళకు వైపు వస్తున్న ఇద్దరు వ్యక్తులను నేడిక్కడ అరెస్టు చేశారు.

వీరిద్దరు అనధికార వ్యక్తులని కేసును నమోదుచేస్తున్న ప్రత్యేక పోలీసులు తెలియచేశారు. అరెస్టుచేయబడిన వారిలో ఒకరు కాంగ్రెసు కార్యకర్తల్ అభ్యర్థి ఇద్దరూ పోరాడగా తీసుకుని సమావేశంలో ప్రవేశించారని పోలీసులు అన్నారు. మరొక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేకపోవటం తెలుస్తున్నది.

వీరిద్దరిని పోలీసులు ఏ ప్రాంతానికి చెందిన వారయిందీ గుర్తించారు.

సోషలిస్టు ఫోరం ఎన్నిక

బొంబాయి డిసెంబరు 28

సోషలిస్టు ఫోరం కొత్తనాయకత్వం ఏర్పాటును నేడు యిక్కడ ప్రకటించారు.

దీనికి చైర్మన్‌గా శ్రీ ఎస్ విద్యాలంకార్ డిప్యూటి చైర్మన్‌గా శ్రీ సర్కార్ కర్మోత్ ఎన్నికైనారు.

శ్రీయుతులు హెచ్. డి. మాలవ్యా, ఆర్. కె. సిన్హా, తుంగీదాస్ దాసన్నా, కన్వీ సభ్యులుగా ఎన్నికైనారు.

ఈ క్రింది వారు సభ్యులుగా ఎన్నికైనారు శ్రీయుతులు కె. డి. మాలవ్యా, చంద్రశేఖర్ (ఎం. పి.) చంద్రజిత్ యాదవ్ (ఎం. పి) కె. ఆర్. గణేష్ (ఎం. పి) శ్రీమతి నందిని శతపతి, మోహన్ ధారియా (ఎం. పి.) తుంగీదాస్ దాసన్ (ఎం. పి) వర్మలు ఎన్నికైనారు.

కాంగ్రెసు సభలకు స్వతంత్రపార్టీ సభ్యుడు

అజాద్‌నగర్, డిసెంబరు 27

ఇక్కడ జరుగుతున్న కాంగ్రెసుపార్టీ విస్తృత సమావేశానికి హాజరవుతున్నారని స్వతంత్రపార్టీకి చెందిన తమిళనాడు శాసన సభ్యులు శ్రీ కె. శ్రీనివాసనాయుడుగూడా వున్నారు.

తమిళనాడు స్వతంత్ర విధానాలకు సన్నద్ధమైన సభ్యుడు శ్రీ కె. శ్రీనివాసనాయుడుగూడా వున్నారు.

ఈ దశలో కాంగ్రెస్ సంస్థకొరకు తపించే సంకల్పం వరిమిరం కాలేదు. అన్ని రాజకీయ పార్టీలు యిటువంటి పరిణామానికి చేరుకున్నాయి. పార్టీల అంతర్గత పద్ధతులు రాజకీయ విధానాలు దారి తప్పితే యిటువంటి పరిణామానికి నేను స్వాగతం చెప్పుతాను. మన సిద్ధాంతాలలో నమ్మకమున్న ప్రగతిశీల శక్తులన్నీ మన సంస్థలో చేరిపోయేందుకు రావలసిందిగా యిటువంటి పరిణామాన్ని నేను వివరిస్తాను

ప్లీనరీ సమావేశం ప్రారంభం

బొంబాయి, డిసెంబరు 28

"వందేమాతరం" గీతాలాపనతో బొంబాయి కాంగ్రెస్ ప్లీనరీ సమావేశం నేటి సాయంత్రం 4-10 గంటలకు ప్రారంభమైంది.

ప్రారంభ సభలో అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఊరేగింపుగా పెండాల్‌లోకి తీసుకరాగానే అక్కడ గుమిగూడిన వేలాది ప్రజలు హర్షధ్వానాలు చేశారు

ధారవాడ్ జిల్లా ఇందిరాగాంధీ జిందాబాద్, జగ్‌జీవన్ రామ్ జిందాబాద్, అని పెద్దపెట్టున నినాదాలిచ్చారు.

శ్రీమతి గాంధీ, శ్రీ జగజీవన్ రామ్‌తో పాటు పెండాల్‌కి శ్రీయుతులు వర్కుద్దీన్ అలీ అహ్మద్, సుబ్రహ్మణ్యం, జి. ఎం. సాదిక్, అయ్యమ్ దరన్ ఉన్నారు తదితర నాయకులు వచ్చారు.

హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పార్మార్, శ్రీమతి సర్వదలిబాంగ్‌పేకి అధ్యక్ష లోపీలు బహూకరించారు.

అధ్యక్షపీఠాన్ని అధిరోహించిన శ్రీమతి జగజీవన్ రామ్, ప్రధాని శ్రీమతి గాంధీ, శ్రీ జగజీవన్ రామ్‌లకు మాల్యార్పణ కూర్చున్నారు. ఆమె కూడా అధ్యక్షులతోపాటు నిలుచుంటారు.

బొంబాయి మహానగర ఆ మోపించిన తీర్మానాన్ని రాష్ట్రపతి కొన్నినెల్లోనే. కలిసి వచ్చే సార్వత్రిక ఎన్నికల ముందైన ప్రభుత్వం ఆమలు పరచాలని ప్రతినిధులు స్వాగతం చెబుతూ అధ్యక్షులు శ్రీ వసంతరావు పాటిల్ అన్నారు.

పెండాల్‌లో దాదాపు 7 లక్షల మంది కూర్చొనేందుకు ఏర్పాట్లు వున్నాయి.

ఇంతవరకూ కొనసాగుతున్న ప్రజాస్వామ్య సోషలిజం తిరిగి అతివేగంతో ముందుకు సాగుతుందనే నమ్మకం కలిగిందనీ అది విజయవంతం అయ్యేందుకు ప్రతి పౌరుడూ స్వాగతించాలని శ్రీ పాటిల్ వివరించారు.

10 లక్షలమంది ప్రజల పోరాజరు

అజాద్‌నగర్, డిసెంబర్ 28

ఈ రోజు సాయంత్రం 4 గంటలకు ప్లీనరీ సమావేశం ప్రారంభం కావడానికి ముందే అజాద్ మైదానానికి మొత్తం 10 లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ జగజీవన్‌రామ్ యితర నాయకులు ఊరేగింపుగా వస్తూండగా అక్కడ గుమిగూడిన జనసందోహం హర్షధ్వానాలతో స్వాగతం ఇచ్చారు.

మైదానంలో 10 లక్షల మందికి పైగా ప్రజలు హాజరవడానికి అవకాశం వుందనీ, ప్రజలు యింకా వస్తున్నారని పోలీసులు చెప్పారు

దాదులెనగేటు మున్సిపల్ గేటువద్ద జనం రద్దీ యెక్కువగా వున్నదని పోలీసులు చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి వస్తున్న రైళ్ళలోంచి జనం కిటకిటలాడుతున్నారు.

పోలీసులు, యితర వాలంటీర్లు మైదానానికి సాగివస్తున్న ఒక సందోహానికి మార్గం చూపుతున్నారు. మైదానంలో కలుపబడిన రోడ్లమీద వాహనాల ప్రయాణం బంద్ అయినది.

యు. పి. పంచదార మిల్లుల జాతీయం

విషయ నిర్ణాయక సంఘంచే తీర్మానం ఆమోదం

బొంబాయి, డిసెంబరు 28

ఉత్తరప్రదేశ్‌లోని పంచదార మిల్లులను తక్షణమే జాతీయం చేయాలని బొంబాయి కాంగ్రెసు విషయనిర్ణాయకసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని కె. డి. మాలవ్యా ప్రతిపాదించారు. పార్టి కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ బలపరిచారు. తీర్మానంపై ఏ విధమైన చర్చ జరగకుండా ఆమోదించటం జరిగింది.

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రైవేటు పంచదార మిల్లుల యజమానులు వ్యవసాయదారులను దోచుకుంటున్నారు. ఇవి రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా వున్నాయి. ఇవి లాభాలేగా లేకపోవటమే కాకుండా పురాతన యంత్రాలు కలిగివున్నందున వమర్థవంతంగా పనిచేయ లేకపోతున్నాయి. అందువల్ల ప్రభుత్వం వీటిని తక్షణమే జాతీయం చేయాలని సమావేశం అభిప్రాయపడుతున్నది.

విషయ నిర్ణాయక సభలో "కోరం" సమస్య

అజాద్ నగర్, డిసెంబరు 27

కాంగ్రెసు పార్టీ విషయ నిర్ణాయక సభ అర్థిక తీర్మానంపై చర్చిస్తుండగా ఎ. బి. సి. డి. ప్రతినిధి సభకు "కోరం" సమస్య లేకనేస్తాను

చర్చలను నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించిన సమస్యకు తన వాదాలుంటున్నట్టు పట్టుబట్టారు.

డాక్టర్ పి. యస్. నారాయణ (ఆంధ్ర, మాట్లాడుతూ దాని పెద్దకోరం వున్నది. దాని గురించి దాదపదవద్దని అన్నాడు అయితే తరువాత సభ రేపు ఉదయానికి వాయిదా పడింది.

జపాన్ ఎన్నికల్లో సోషలిస్టుల గెలుపు

టోక్యో, డిసెంబరు 28

జపాన్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధాని ఇసాక్ సాటో లిబరల్ డెమెక్రాటిక్ పార్టి సభ్యులు అత్యధిక సంఖ్యలో ఎన్నికైనారు.

గతంలో వున్న సీట్లకన్నా అదనంగా 16 అనగా 288 సీట్లు గెలుచుకున్నారనీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగావున్న సోషలిస్టు పార్టీ 90 సీట్లు గెలుచుకున్నదని వార్తలందాయి.

సోషలిస్టు పార్టీ పాత పార్లమెంటులోని 44 సీట్లను కోల్పోయింది.

కమ్యూనిస్టుపార్టీ 14 సీట్లు గెలుచుకున్నది. అనగా మునుపటికన్నా 10 సీట్లు ఎక్కువ గెలుచుకున్నది.

సొకాగక్కై అనే బౌద్ధమతవర్గానికి చెందిన పార్టీ 47 సీట్లు సాధించింది. ఈ పార్టీకి గత పార్లమెంటులో 27 స్థానాలు మాత్రమే వున్నాయి. స్వతంత్రులకు 16 సీట్లు అనగా మునుపటికన్నా 13 సీట్లు ఎక్కువ వచ్చాయి.

వికలాంగులైన విద్యార్థులకు రు. 3.40 లక్షల ఉచిత వేతనాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

1969-70 సంవత్సరంలో 684 మంది వికలాంగులకు 3.40 లక్షల రూపాయల ఉచిత వేతనాలు యిస్తారు.

స్వతంత్ర, సాంకేతిక విద్యాసంస్థల విషయాలలో అధ్యయనం చేసే విద్యార్థులకు యివి యివ్వబడతాయి.

అఖిలభారత టెస్టు

భారత్ జట్టు పరాజయం

ఆస్ట్రేలియాచే రబ్బరు సాధన: వాడేకర్ 55, విశ్వనాథ్ 59 పరుగులు

మద్రాసు, డిసెంబరు 28

ఆస్ట్రేలియా భారతదేశం మధ్య జరుగుతున్న అఖిల భారత టెస్టు పోటీలో భారత్ జట్టు అత్యంత పేలవంగా ఓటమిని చవిచూచింది

దీనితో ఆస్ట్రేలియా భారత్‌పై ఈ సీరీసులో పరిపూర్ణ విజయాన్ని సాధించింది. ఆస్ట్రేలియా బొంబాయి, కలకత్తా, మద్రాసు టెస్టులలో విజయం సాధించగా ఢిల్లీ టెస్టులో భారత్ విజయం సాధించింది. కాన్పూర్ టెస్టు డ్రా అయింది.

భారతజట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 171 పరుగులకు అవుటవ్వటంతో, ఆస్ట్రేలియా 77 పరుగులతో తన విజయాన్ని సాధించింది.

62 పరుగులుచేసి రెండు వికెట్లనష్టపోయి ఈ రోజు ఆట ప్రారంభించిన భారత జట్టు విజయసాధన కవసరమైన 167 పరుగులను సాధించుటకు విశ్వనాథ్, వాడేకర్‌లు బ్యాటింగ్ చేయటం ప్రారంభించారు దాదాపు 30 వేల మంది ప్రేక్షకులు చూస్తుండగా వాడేకర్, విశ్వనాథ్‌లు కలసి 116 నిముషాలలో మూడవ వికెట్టు పార్టనర్‌షిప్‌కు 102 పరుగులు జత చేశారు. వాడేకర్ అత్యద్భుతంగా బాట్ చేసి 55 పరుగులను అవుటయ్యారు. ఈ 55 పరుగులను 8 బౌండరీలతో 129 నిముషాలలో

విశ్వనాథ్

(మిగతా 5 వ పేజీలో)

యస్. యస్. నారాయణ

విషయ నిర్ణాయక సంఘంచే తీర్మానం ఆమోదం

బొంబాయి, డిసెంబరు 28

ఉత్తరప్రదేశ్‌లోని పంచదార మిల్లులను తక్షణమే జాతీయం చేయాలని బొంబాయి కాంగ్రెసు విషయనిర్ణాయకసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని కె. డి. మాలవ్యా ప్రతిపాదించారు. పార్టి కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ బలపరిచారు. తీర్మానంపై ఏ విధమైన చర్చ జరగకుండా ఆమోదించటం జరిగింది.

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రైవేటు పంచదార మిల్లుల యజమానులు వ్యవసాయదారులను దోచుకుంటున్నారు. ఇవి రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా వున్నాయి. ఇవి లాభాలేగా లేకపోవటమే కాకుండా పురాతన యంత్రాలు కలిగివున్నందున సమర్థవంతంగా పనిచేయ లేకపోతున్నాయి. అందువల్ల ప్రభుత్వం వీటిని తక్షణమే జాతీయం చేయాలని సమావేశం అభిప్రాయపడుతున్నది.

చావన్‌చే రాజకీయ తీర్మానం

ప్రతిపాదన

అజాద్‌నగర్, డిసెంబరు 28

సోషలిజాన్ని సాధించేందుకు పోరాటం జరిగి తీరుతుందని రాజకీయ తీర్మానం ప్రవేశపెడుతూ హోంమంత్రి శ్రీ చావన్ నేడిక్కడ స్పష్టం చేశారు.

"సూర్యోదయమవుతుంటే, దాదాపు 8 నుండి 10 లక్షల ప్రజల సమక్షంలో దేశంలో సోషలిజాన్ని సాధించే దిశకు నిశ్చయించుకుని మేమిక్కడ ప్రతిజ్ఞ చేస్తున్నాం." అని ఆయన అన్నారు.

ఈ పోరాటాన్ని ఎవరూ వెనక్కు లాగ్గలిగ్గ శక్తిలేదు అని ఆయన స్పష్టీకరించారు.

"సోషలిజ సాధనకోసం జరుగుతున్న యీ పారిశ్రామిక పోరాటంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెనకడుగేసినా, ప్రజలు మాత్రం తమపోరాటాన్ని కొనసాగించి తీరుతారు" అని ఆయన చెప్పారు.

తాజా వార్త

బొంబాయి, డిసెంబరు 28

కాంగ్రెస్ కార్యవర్గానికి యీ క్రింది వారు ఏకగ్రీవంగా యెన్నికయ్యారు.

వర్కుద్దీన్ అలీ అహమ్మద్, మోహన్ లాల్ సుఖాడియా, వి. పి. నాయక్, కమలాపతి త్రిపాఠి బహుగుణ, కోయార్ నుంచ్చ, దర్బారీలాల్, తివారీ, చంద్రశేఖర్, డి. సంజీవయ్య.

ప్రధాన మంత్రిక కార్మిక ప్రతినిధుల మెమోరాండం

అజాద్‌మైదాన్, డిసెంబరు 28

తీరుదాటులేని కార్యక్రమం వున్నప్పటికి ప్రధాన మంత్రి శ్రీమతి

సమసమాజ స్థాపనకు అవసరమైతే చట్టాల మార్పు

రాజ్యాంగసవరణకైనా సిద్ధమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హామీ

బొంబాయి డిసెంబరు 27

సమ సమాజ స్థాపన కొరకు అవసరమైతే ఆస్తి హక్కుకు సంబంధించి రాజ్యాంగంలో గల అధ్యాయాలతో సహా చట్టాలు మార్పు చేయబడతాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెస్ ప్లీనరీ విషయ నిర్ణాయక కమిటీ సమావేశంలో ఆర్థిక తీర్మానంపై తన సందర్భంలో ప్రధాని మాట్లాడుతూ, ఎవరిని అణచివేయాలన్న ఉద్దేశం లేదని, అయితే శాంతియుత తరుణంలో అణచివేయబడి, ఆర్థికాభివృద్ధి నిర్మాణానికి సాంఘిక న్యాయం నుండి వేరుచేయబడుతుందని, తనంతట తానుగా అభివృద్ధి చెందడానికి భారతదేశానికి మహత్తర అవకాశముంది. భారతదేశ సంక్షేమం, అభివృద్ధికి పూనుకోవటమే నేను చేయవలసింది. ఈ పూనిక లేకుండా అభివృద్ధి జరగదు అని ప్రధాని చెప్పారు.

పార్టీ పాత్ర

దేశం ప్రతి విషయంలో వయోజనులతో పార్టీ కూడా పాత్ర వహించాలని అభివృద్ధి కృషిలో పార్టీ ప్రజలను సమీకరించాలన్నారు. ప్రజల సహకారంలేనిదే పురోభివృద్ధి కుంటు పడుతుంది. ఎక్కడ పార్టీ యంత్రాంగం సమర్థతతో నున్నదో ఆ ప్రదేశం అభివృద్ధి చెందింది. అదిలేని ప్రాంతాలు వెనుకబడి వున్నా యన్నారు.

సోషలిజాన్ని వాస్తవమూ అర్థవంతమూ చేయడానికి అందరికీ సమానావకాశాలు కలిగి చరిత్ర ముఖ్యం ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామీణ పట్టణ, ప్రాంతాలలోని యువకులకు ఉపాధివ్యవస్థద్వారా ఇది సాధించడమనుకుంటే తీర్మానంలో పేర్కొన్న కార్యక్రమం విపరీతమైన సమస్యను ఎదిస్తుందనాలు. అయితే తప్పకుండా కొంతవరకు సహాయపడగలదని ప్రధాని చెప్పారు.

ప్రభుత్వం లేదా మరో ఇతర ఏజన్సీపై ఆధారపడే వైఖరి అంతరించాలి. వరకట్నం నేర్పిన వైఖరి ఇది. తక్కువగా అభివృద్ధిచెందిన ప్రాంతాలలో పరిశ్రమలు ప్రారంభించి తమార్థికాభివృద్ధికి నిలబడేటట్లు యువకులకు సహాయం అందజేయబడుతుందన్నారు.

లఘుపరిశ్రమలు, పురోభివృద్ధికి సాధనం హిందీ భాషలో ప్రసంగం గావించారు.

పట్టణ ఆస్తులు

పట్టణ ఆస్తులపై పరిమితి విధించే సమస్య సుదీర్ఘంగా చర్చించబడింది, అయితే వివిధ రాష్ట్రాలలో వివిధ సమస్యలు ఎదురౌతున్నవి. కలకత్తా నగరానికి ఒక పరిమితి సూత్రం సరిపోతే అది మద్రాసుకు వర్తించక లేదు. అన్నిటికి దానిని అమలు పరచడం మేలా?

హోంమంత్రి తెలియజేసినట్లుగా తక్షణం ప్రభుత్వం పట్టణ ఆస్తులపై పరిమితిని విధిస్తుందని శ్రీమతి ఇందిరాగాంధీ హామీ ఇచ్చారు.

ప్రధాని తొలుత ఇంగ్లీషు, తదుపరి హిందీ భాషలో ప్రసంగం గావించారు.

ఆర్థిక తీర్మాన రూపకల్పనలో అతివాద శక్తుల విజయం

(నిఖిలచక్రవర్తి - విశాలాంధ్ర విలేకరి)

అహ్మదాబాద్ (బొంబాయి), డిసెంబరు 27

కాంగ్రెసు ఆర్థిక విధాన తీర్మానం కేవలం విధానాలుగా మార్చబడేగాక, అంతే, యింకా అమలు పరిచేదిగా వుండాలని కాంగ్రెసులోని అభ్యుదయ వాదులు దృఢనిశ్చయంతో పోరాడేందుకు నిర్ణయించుకున్నట్లు ఆర్థిక విధాన తీర్మానంపై విషయనిర్ణాయక సభలో జరిగిన చర్చలలో అయినటువంటిది.

ఆర్థిక విధానం, భూసంస్కరణలు, పరిశ్రమల విధానంపై ఉపసంఘాలలో జరిగిన చర్చ సందర్భంగానే అభ్యుదయ వాదుల పోరాటం ప్రారంభమయింది. యీ చర్చలలో కాంగ్రెసు వాదులేకాక, ఆయా రంగాలలో నైపుణ్యంగలవారు కూడా పాల్గొన్నారు. కె. డి. మాలవ్యా అధ్యక్షతన వున్న ఉపసంఘం ఆర్థిక విధానంపైన సమర్పించిన నివేదిక ముఖ్యమైనది. ఈ నివేదిక పై కాంగ్రెసు కార్యవర్గంలో కూడా అభ్యుదయ వాదులు పోరాడారు. తదుపరి విషయనిర్ణాయక సభలో జరిగిన చర్చల సందర్భంగాకూడా చంద్రజిత్ యాదవ్, మోహన్ ధారియాలవంటి అభ్యుదయ వాదులు చాల మెలకువతో వ్యవహరించారు.

చాలకాలంగా మూలన పడివున్న సంస్కరణలను వెంటనే అమలుపరచాలనిచేసిన డిమాండ్‌కు ఐ.సి.సి.సభ్యుల ప్రతినిధులు, కార్యకర్తలలో ఎక్కువ మంది మద్దతు యివ్వటం మరొక గమనించ తగ్గ విషయం.

కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను, కాల పరిమితిలోపల ప్రభుత్వం అమలు పరచాలని అతివాదులు పట్టు బట్టి విజయవంతం అవడం కాంగ్రెసు చరిత్రలో మొదటిసారి కావచ్చు. తీర్మానాల అదేగాలను ప్రభుత్వం అమలు పరుస్తుందని దావన్, ఇందిరాగాంధీలు యిద్దరు హామీ యివ్వవలసి వచ్చింది. ఎ. ఐ. సి. సి. సభ్యులను, (పతినిధులను యీసారి ఎటువంటి మంచి మాటలతో బాధిన తీర్మానాలు సంతృప్తిపరచలేవని కాంగ్రెసు కార్యవర్గంలోని ప్రభుత్వ ప్రతినిధులు గుర్తించవలసివచ్చింది. యీ కారణంవలన కాంగ్రెసు కార్యవర్గంలో చర్చలు చాల సుదీర్ఘంగా జరిగాయి. ఓటర్లను మోసం చేసేందుకు సంప్రదాయకరమైన కాంగ్రెసు పద్ధతిలో నందికేటు నాయకులు అహ్మదాబాద్ సమావేశంలో అంతులేని వాగ్దానాలను కూడా. అందుకు భిన్నంగా వాస్తవ దృక్పథంతో బొంబాయి కాంగ్రెసు సమావేశంలో చర్చలు జరిగాయి.

ఆర్థికాభివృద్ధివలన పేదలపై భారం తగ్గలేదని, అసమానతలు పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో తీవ్రమైన పరిస్థితులను దారితీశాయని చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సూచనలన్నీ ఇందిరాగాంధి, దామోదరం తమ ప్రసంగాలలో ప్రతిబింబించారు.

నియోగ సహాయ కార్యక్రమాలు 18 నెలలలో పూర్తవుతాయని, తదనంతర అటువంటి కార్యక్రమాలు మరికొన్ని తీసుకోవటం జరుగుతుందని ఇందిరా గాంధీ అన్నారు. నియోగ వ్యతిరేక కార్యక్రమంపై రూపొందించిన తీర్మానం మధ్యేమార్గంగా వున్నది. దానికి అతివాద రూపమిచ్చేందుకు అనేక డిమాండు వున్నాయి

పారిశ్రామిక రంగంపై ప్రసంగిస్తూ దావన్, రవిసులను, గుత్త పెట్టుబడిదారులను ఇందిరాగాంధి, దావన్ ప్రసంగానికి హర్షధ్వానాలతో సభికులు హర్షం వెలిబుచ్చారు.

ఆస్తి ప్రాతిపదికపై కాక, రైతు ఉత్పత్తిచేసేదానిప్రాతిపదికపై పేదలకు ఎక్కువమణాలు యివ్వాలనేదే వ్యవసాయరంగంపై ప్రవేశపెట్టినతీర్మానంలో ప్రధానాంశం. అదేవిధంగా భూమిలేని పేదలకుకూడ కొన్ని వరకు సౌకర్యాలు కల్పించాలని ఆతీర్మానంలో కోరారు. మొత్తం తీర్మానలక్ష్యం ఏమిటంటే గ్రామీణ పేదలకు కొన్ని సౌకర్యాలు కలుగచేయటం. అయితే ధనికరైతులను ఎలా నిషేధించాలనేది యింకా నిర్ణయించలేదు. వ్యవసాయ ఆదాయపన్నును విషయం ప్రస్తావించలేదు, అయితే అస్తులపై పరిమితి చట్టాలను వెంటనే అమలు పరుస్తాం.

చర్చలమొత్తంమీద రెండువిషయాలు గమనించ తగ్గవిధంగా వున్నాయి. ఒకటి: గుత్త పెట్టుబడిదారుల దోపిడికి వ్యతిరేకంగా తీవ్రమైన విమర్శ. రెండవది: కమ్యూనిస్టులపై దాడిలేకపోవటం.

శ్రీశైలం ప్రాజెక్టు వద్ద గోడ విరిగి పడి యిద్దరు మృతి

శ్రీశైలం, డిసెంబరు 28

శ్రీశైలం ప్రాజెక్టు డాం నిర్మాణం జరుగుతున్న స్థలంలో గోడ విరిగిపడి నేడు యిద్దరు కార్మికులు మరణించారు.

మరణించిన వారిలో గళ్ళపాడు గ్రామం కనుమయ్య అనే వ్యక్తి వున్నాడు. మరో వ్యక్తి గోయంబత్తూరు జిల్లాకు చెందిన స్వామి.

లింగాల గట్టులో మునిగి యిద్దరు మృతి

లింగాలగట్టులో స్నానానికి వెళ్ళిన శ్రీనివాసన్ అనే కార్మికుడు ఈరోజు నీటిలో మునిగి మరణించినట్లు తెలుస్తున్నది.

ఆయనను కాపాడేందుకు వెళ్ళిన రజాక్ అనే వ్యక్తికూడ నీట మునిగిపోయాడు. విరిద్దరు బహుశా మృతిచెందినట్లు తెలుస్తున్నది

కష్టాలకు కారణం కాంగ్రెసే పాలకులే

బాద్షాఖాన్ ఉద్ఘాటన

బెంగుళూరు, డిసెంబరు 27

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకుని శ్రీ బాద్షాఖాన్ నేటి సాయంత్రం 5 గంటలకు ఇక్కడకు చేరారు. ఆయనకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, మైసూరు ప్రజల తరపున, ప్రభుత్వం తరపున 4 లక్షల రూపాయల నగదును బహూకరించారు.

ఈ సందర్భంలో జరిగిన గొప్ప బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ పాటిల్ ఇంకా కొంత సొమ్మును సేకరించి బాద్షాఖాన్‌కు సమర్పిస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ పాటిల్, బాద్షాఖాన్ మైసూరు పర్యటనకు సంబంధించిన ఒక సచిత్ర సావనీర్ విడుదల చేశారు.

తత్పూర్వ శ్రీ బాద్షాఖాన్ ముఖ్య మంత్రి పాటిల్‌ను, మైసూరు ప్రజలను వారి దాతృత్వానికి కృతజ్ఞతలు తెల్పారు.

శ్రీ బాద్షాఖాన్ ప్రసంగిస్తూ ఇలాఅన్నారు: దారకోలో అత్యధిక గ్రామీణ ప్రజలలో రాజకీయచైతన్యం లోపించడమే దేశం ఆర్థిక వెనుకబాటుతనానికి మూలకారణం. దీనికోసం నేను ఎక్కడకువెళ్ళినా అన్ని రాష్ట్రాలవారూ తమ ఆర్థిక ఇబ్బందులను గూర్చి నాకు వివరించారు.

పేద్రజల విముక్తికి విస్తార సాధనం పేద్రజలు చేయవలసి వుందనిగూడా ఆయన ఇద్దాపించారు

మేజేర ఎన్నుకోబడిన ప్రతినిధులే మిమ్మల్ని పరిపాలిస్తున్నారు. 22 ఏండ్ల స్వాతంత్ర్యానంతరంగూడా మీ జీవన పరిస్థితులు బాగుపడలేకపోతే అర్థం - మీరు మీ ప్రతినిధులను మార్చుకోవాలని గూడా ఆయన చెప్పారు.

హరిజనులకు శ్రీ జగజీవన్‌రామ్ పిలుపు

బొంబాయి, డిసెంబరు 27

దేశంలోని హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారు న్యాయబద్ధమైన వాటాను పొందే దేశఆర్థిక కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనవలసినదిగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ పిలుపు ఇచ్చారు.

భారతీయ దళితవర్గాలసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన హరిజనుల, ఇతర వెనుకబడిన తెగల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ పై విధంగా పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోపన్యాసం చేశారు. దీనికి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు.

సమాజంలో అట్టడుగున వున్న వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టివున్నారు. ఈ పథకాలలోని, కార్యక్రమాలలోని ఈ వర్గాలు పాల్గొనక పోతే ఈ పథకాలు విపరీతయోగంగా వుంటాయన్నారు.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు సఫలంగా నిర్వహింపబడటానికి వెనుకబడిన తెగలు, తమలోవున్న తెగలను నిర్మూలించుకోవాలన్నారు.

సంఘపునర్నిర్మాణం కోసం నడుం కట్టండి

యువజనులకు ప్రధాని పిలుపు

అహ్మద్ నగర్, డిసెంబరు 28

నేడు అహ్మద్ నగర్‌లో సమావేశమైన భారత యువజన కాంగ్రెస్ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ ప్రముఖ మంత్రులు యువతరంలో అశాంతి ప్రవేశించిందనీ, ఈ అశాంతి అనే అభిప్రాయాన్ని అధిగమించే మార్గం కనుగొనవలసిన అవసరం యువజనులకు పిలుపు నిచ్చారు.

పెచ్చు పెరిగిపోతున్న ఈ అశాంతికి నిరుద్యోగ సమస్య కూడా ఒక కారణమన్నది వాస్తవమే. అయితే నిరుద్యోగ సమస్య మాత్రమే ఏకైక కారణం కాదు అని కూడా ఆమె తెలిపారు.

ప్రధాని తొలుత హిందీలో ప్రసంగించి, హిందీయేతర ప్రాంతాలకోసం తర్వాత ఆంగ్లంలో ప్రసంగించడ ప్రారంభించారు.

"దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన నాయకులందరినీ మనం గౌరవించాలి. హింసా విధానంతో పోరాడిన వెర్రివాళ్లను కూడా మనం గౌరవించాలి. కానీ మహాత్ముని నాయకత్వంలోని అహింసా పోరాటం మాత్రమే దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించింది, అన్న విషయం మనం విస్మరించరాదు" అని ఆమె పేర్కొన్నారు

జాతీయ సంపద కోసం సామాజిక పునర్వ్యవస్థీకరణకోసం మీరంతా నడుం కట్టండని ప్రధాని యువజనులకు గట్టిపిలుపు నిచ్చారు.

సామాజిక విప్లవం కానిండి, రాజకీయ విప్లవం కానిండి, ఆర్థిక విప్లవం కానిండి, వర్గరహిత సమాజం స్థాపించడం కోసం ప్రతి విప్లవంలోనూ యువతరం దొరవగా ముందుకురావలసి క్రియాత్మకంగా పాల్గొన్నది. సామాజిక పునర్నిర్మాణమనే విప్లవంలోనూ యువజనులు ప్రస్తుతం దొరవగా పాల్గొంటారని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

సోషలిజం సాధనకు తోడ్పడవలసిందిగా మేధావులకు విజ్ఞప్తి

కాంగ్రెసులో 2 వేల మేధావుల చేరిక

అహ్మద్ నగర్, డిసెంబరు 27

"శాంతియుత విప్లవం ద్వారా దేశంలో సోషలిజం సాధించుటకు కాంగ్రెసు పార్టీకి సూతనశక్తినిచ్చి తోడ్పడవలసిందిగా పార్టీలో చేరిన 2000 మంది మేధావులకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగజీవన్ రామ్ నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుపార్టీలో దాదాపు 2 వేలమంది మేధావులు కొత్తగా చేరారు. కాంగ్రెసు పార్టీలో చేరినవారిలో ప్రధాన పౌరులు న్యాయవాదులు, రచయితలు, కవులు కొందరు శాస్త్రవేత్తలు వున్నారు.

సోషలిస్టు సమాజ నిర్మాణంలో కాంగ్రెసు పార్టీకి తక్కిన మార్గాన్ని యీ మేధావులు చూపించగలరని తాము ఆశిస్తున్నట్లు శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ జగజీవన్‌రామ్‌లు చెప్పారు.

ప్రధాన రచయిత శ్రీ కె. ఎ. అబ్బాస్, ఉర్దూకవి శ్రీ కిషన్‌చందర్, బొంబాయి హైకోర్టు మాజీజడ్జి శ్రీ యం. వి. నాంబెది, ప్రఖ్యాత డాక్టర్లు శ్రీ ఎ. యస్. షిరోక్కర్, శ్రీ బి.యస్. పూర్లా దారే మహారాష్ట్ర దాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రజనీ పటేల్ శ్రీ రామారావు కాంగ్రెసులో చేరిన మేధావులలో ప్రముఖులు.

ప్రధాన మంత్రిపై మసానికక్ష

మద్రాసు, డిసెంబరు 28

శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వాన్ని కొనగించాలనే సమస్య 'జాతీయప్రాధాన్యత' గల అంశమనుందని కొత్తగా ఎన్నికయిన స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ యం. ఆర్. మసాని నిన్న ఇక్కడ అన్నారు

అసెంబ్లీలో పుంజేయుకు కమ్యూనిస్టుల సహకారం తీసుకోవటం పొరపాటిన రోజుకుండి శ్రీమతి గాంధి దేశ భద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టిందని బహిరంగసభలో మాట్లాడుతూ ఆయన ఆరోపించారు. ప్రధాన మంత్రి యిప్పటి ఆర్థిక విధానాలను అనుసరించడం ప్రారంభిస్తే ఆర్థికపరిస్థితి మరింత క్షీణించి జాతి భద్రతకు ప్రమాదం వాటిల్లుతుందని, దానివలన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు.

ప్రస్తుత రాజకీయ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ దేశానికి లాభాలు, నష్టాలు జరిగాయనిఅన్నారు. అయితే ప్రధానమైన నష్టం ఏమిటంటే ప్రజల ప్రస్తుత స్థాయి దిగజారిపోవటం, ప్రధానమైన లాభం దేశంలోను, పార్లమెంటులోను కాంగ్రెసు పరిస్థితి సమతూకంగావుండటం అని ఆయన పేర్కొన్నారు.

మొదటిసారిగా ప్రభుత్వం కమ్యూనిస్టు వంటి వారి మద్దతుకై ప్రయత్నిస్తున్నది. కమ్యూనిస్టులు తోడ్పడుతేనేగూడా శ్రీమతి ఇందిరాగాంధీ, సోవర్‌డెమొక్రాట్ ఎవరు కమ్యూనిస్టులతో తమ సామ్యతత్వమున్నదన్న చెప్పరు. దళితవర్గం సంక్షేమంకై కృషి చేయటంలో, కమ్యూనిస్టులు హద్దులో తమకు కూడ ఒకే లక్ష్యం వున్నదని మన ప్రధాన మంత్రి ప్రకటించారు అని శ్రీ మసానీ అన్నారు.

బెంగాల్‌లో గెరిల్లా పోరాటాలను మార్క్సిస్టులు తయారవుతున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రికి, హోంమంత్రికి యీ విషయం తెలిసివున్నటికీ, పార్లమెంటులో కమ్యూనిస్టుల మద్దతుకై యీ సంప్రదింపులు కొనసాగేందుకు అనుమతిస్తున్నారు అని శ్రీ మసానీ ఆరోపించారు.

తర్వాత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగజీవన్ రామ్ ప్రసంగిస్తూ అన్నారు. ఏ పథకం అమలుపరచం కావాలన్నా జాతీయ సమైక్యత అత్యవసరం. జాతీయ సమైక్యతా సాధనకు కాంగ్రెస్‌పార్టీ తన శాయశక్తులా కృషి చేస్తోంది. ఈ కార్యక్రమానికి యువజనుల సహకారం అందచేయాలని కూడా శ్రీ జగజీవన్‌రామ్ ఉద్ఘాటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : నేటి యువజనులు విప్లవకర మనస్తత్వ విముక్తులై వున్నారన్న విషయం నాకు తెలుసు. పాత, కొత్త తరాల భావాలలో సంఘర్షణ ప్రమాదమంతటా సాగుతున్నది. పాతతరం అనుభవాలను ఆచరించేసుకుని కొత్తతరం ఉత్సాహంతో, అభ్యుదయ భావాలతో దేశం ముందుకు పోవాలనికూడా ఆయన యువజనులను ఉద్బోధించా .

విద్యావిధాన మార్పుకై యువజనకాంగ్రెస్ డిమాండ్

అహ్మదనగర్‌లో జరిగిన కాంగ్రెసు యువజన సమావేశంలో, కాంగ్రెస్ యువజనజాతీయ సమితి, మారిపోతున్న అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని మార్చాలని పిలుపునిచ్చింది.

ఉపయోగం, అవరణలను కృష్టిలో పెట్టుకుని నేటి విద్యా విధానాన్ని పునర్నిర్మించాలనికూడా యువజన కాంగ్రెసు జాతీయసమితి ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

నిరుద్యోగులున్నవారు యువకులకు కాత్కాలిక సహాయాన్ని ప్రభుత్వం అందచేయాలని కూడా ఈ సమితి డిమాండ్ చేస్తుంది.

అంగీకృత సాంఘిక విధానాలను కాంగ్రెస్ అతిక్రమించిందని అనుచరులో పెట్టాలని ఈ సమితి విజ్ఞప్తి చేసింది

డిసెంబరు 31 వ తేదీన భారత యువజన కాంగ్రెస్ మధ్య జాతీయ సదస్సును ఏర్పాటు చేస్తుంది.

బెంగాల్లో 2 లక్షల మంది నిరశన

ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీనాయకత్వం

కలకత్తా, డిసెంబరు 29

రాష్ట్రంలో పెచ్చుపెరిగి పోతున్న హింసా ప్రవృత్తులకు నిరసనగా బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నాయకత్వాన రెండు లక్షల మంది నేడు నిరశన వ్రతాన్ని ప్రారంభించారు.

అజయ్ ముఖర్జీ

అజయ్‌ముఖర్జీతోపాటు ఇంద్రా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌ధారా కూడా నేడు కలకత్తా కర్జన్ పార్కులో నిరశన వ్రతాన్ని ప్రారంభించారు.

సుశీల్‌ధారా వ్రతదక్ష ప్రసారం, దాదాపు 20 వేల మంది పి. యస్. పి. అనుయాయులు కూడా వివిధ కేంద్రాలలో నిరశన వ్రతం ప్రారంభించారు.

అజయ్ ముఖర్జీ, సుశీల్‌ధారాలేకాక మరో 3000 మంది ఇతరులుకూడా కర్జన్‌పార్కులో నిరశనవ్రతం సాగిస్తున్నారు.

ఈ నిరశన వ్రతం కొనసాగించేదుకు ఇంద్రా కాంగ్రెస్, ప్రజా సోషలిస్టు పార్టీలోని అనంతృప్తి వర్గంతో ఏకమై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.

బెంగాల్‌లో దిన దినానికీ తీవ్రతరమవుతున్న హింసాత్మక దుర్యోధనపట్ల ప్రజా చైతన్యాన్ని ప్రేరేపించడానికి వీరు యీ కార్యక్రమాన్ని చేపట్టారు.

అజయ్ ముఖర్జీ ప్రసంగం

కర్జన్ పార్కులో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అజయ్ ముఖర్జీ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ రాష్ట్రంలో ప్రస్తుతం పెరిగిన అక్రమాలు హింసాత్మక దుర్యోధనలు యిలాగే కొనసాగితే పక్షంలో బహిరంగ సంఘటనలోటి తమపార్టీ సంబంధాలను సమీక్షించుకోనే అవసరం కలగవచ్చని ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీ సాగిస్తున్న హింసాత్మక దుర్యోధనను పూర్తిగా మానుకోవలసిందిగా తమపార్టీ కూడా ఆయన హెచ్చరించారు.

బహిరంగసభనుంచి విడిపోతే బహిరంగసభ జరుగుతే ఉండదు. తన పద్ధతులను మార్చుకునే విధంగా ప్రజలంతకూడా మార్క్సిస్టు పార్టీపైన వత్తిడి తెస్తారని ఆశిస్తున్నాను అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రజలు ప్రభుత్వాన్ని పీల్చేందుకు ఇంద్రా కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదన్న మార్క్సిస్టులు విందరు ఆయన తోసివేస్తున్నారు. అప్పుడప్పుడూ "కొంగలు దొంగలు" అని కేకలేస్తూ దొంగలే వచ్చిపడుతుంటారు అని ఆయన ఉదహరించారు.

మార్క్సిస్టులు ధాన్యం దొంగిలించి తమ నిలువను ప్రోగుచేసుకుంటున్నారు. పేద రైతులు ధాన్యాన్ని మాత్రమే వారు దొంగిలిస్తున్నారు కానీ పోలేదార్ల ధాన్యాన్ని తగలడంలేదు. కారణం పోలేదార్లు మార్క్సిస్టులకు విరిగా పంచాలు యివ్వడమే అని చెప్పారాయన.

ఆయన యింకా ఇలా అన్నారు:

వ్యవసాయ, పరిశ్రమ, విద్యారంగాలలోని అక్రమాల కన్నింటికీ మార్క్సిస్టుపార్టీయే ప్రధానకారణం.

గ్రామీణ ప్రాంతాలలో జరిగిన పర్షణలలో ఎంతోమంది ప్రజలు హతులయ్యారు. మేము వర్గసమరం చేస్తున్నామంటూ మార్క్సిస్టులు ప్రజలను మోసం చేస్తున్నారు. కానీ జరిగిందేమిటంటే వారిచేత హతులైన వారంతా నిరుపేదలే.

బంగ్లా కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభిందడంతో హత్యలసంఖ్య తగ్గినమాటనిజమే కానీ గృహదహనాలు, దొంగతనాలూ యింకా కొనసాగుతూనే వున్నాయి.

అనాగరిక, అమానుష ప్రభుత్వం అధికారంలో వుందని పునరుద్ఘాటిస్తూ మొత్తానికి పరిపాలన వ్యవస్థా, పోలీసులూ ఏమీచేయలేని దుస్థితిలో వున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఉపముఖ్యమంత్రి జ్యోతిబాసు జిల్లా మేజిస్ట్రేటులను, పోలీసు అధికారులను విన్నపోయయిగా, నిష్క్రియా పరులుగా చేశారనికూడా ఆయన తెలిపారు.

ఉపముఖ్యమంత్రి జ్యోతిబాసు జిల్లా మేజిస్ట్రేటులను, పోలీసు అధికారులను విన్నపోయయిగా, నిష్క్రియా పరులుగా చేశారనికూడా ఆయన విచారం వ్యక్తం చేశారు.



అజయ్ ముఖర్జీ

చలిగాలులవల్ల కొత్తగూడెంలో ముగ్గురు మృతి

హైదరాబాద్, డిసెంబరు 28

విపరీతమైన చలిగాలులవలన కొత్తగూడెంలో శుక్రవారం రాత్రి ముగ్గురు మరణించినట్లు ఇక్కడకు అధికారంగా అందిన వార్తలవల్ల తెలుస్తూంది.

గత నాలుగురోజులనుండి తెలంగాణాలో చలిగాలులు విపరీతంగా వీస్తున్నాయి

జంటనగరాలలో నిన్న గరిష్టఉష్ణోగ్రత 27 డిగ్రీల సెంటిగ్రేడ్, కనిష్ట ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెంటిగ్రేడ్ వుంది.

అస్తి హక్కు రద్దుకు రాజ్యాంగ సవరణ

(నా వ పేజీ తరువాయి)

హ్నం సమావేశమైంది. కేంద్ర ఎగుమతి వాణిజ్యమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు ఆర్థికాభివృద్ధిపై దర్పను ప్రస్తావిస్తూ దిగుమతి వాణిజ్యాన్ని ప్రభుత్వరంగం అజమాయిషీ క్రిందకు తీసుకురావాలని ఒక సవరణ ప్రతిపాదించారు.

ఎగుమతి వాణిజ్యం విషయంలో ప్రభుత్వ రంగం ప్రముఖమైన పాత్ర కాకుండా ప్రగతిశీలమైన పాత్ర వహించాలన్నారు.

తీర్మానాన్ని ప్రభుత్వం సత్వరం అమలు చేయడానికి అనుసవరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

పది అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని ఎ. ఐ. సి. సి. ఆమోదించగానే ప్రభుత్వ రంగంలోకి ఎగుమతులు, దిగుమతులతోసహా అనేక బాటిని తీసుకురావడానికి ప్రయత్నాలు జరగాలని, దిగుమతుల వాణిజ్యంలో ఇంతవరకు ప్రభుత్వ రంగంలోకి ఏవి సరుకులను మాత్రమే తీసుకురావడం జరిగిందని, ఎగుమతి వాణిజ్యంలో 6 సరుకులను తీసుకురావడం జరిగిందన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహించే పారిశ్రామిక ముడి సరుకులను స్వాధీనం చేసుకొనవలసిన అవశ్యకతను ప్రధాని బెంగుళూరు సమావేశంలో ప్రవేశపెట్టిన తన 'నోట్'లో వివరించారన్నారు.

పారిశ్రామిక అభివృద్ధిలో దిగుమతి వాణిజ్యానికి వున్న అర్థము మారిపోయిందని పేర్కొన్నారు. ప్రారంభదశలో భారతదేశం తనకు అవసరమైన పూర్తి యంత్రాలను దిగుమతి చేసుకొన్నదని. అటువంటి యంత్రాలు స్వదేశంలో తయారవుతున్నందువల్ల ప్రస్తుతం పారిశ్రామికాభివృద్ధికి ముడి సరుకులదిగుమతిమాత్రమే అవసరంఅన్నారు. కొంతకాలంగా అనేక పారిశ్రామిక ముడి సరుకులు ప్రభుత్వ రంగంలో తయారవుతున్నాయని. అందులో ప్రతి చెప్పుకో దగ్గదని అన్నారు. ప్రతి దిగుమతికి ఏటా 90 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని తెలియజేశారు.

వాణిజ్యంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వ రంగంక్రిందకు తీసుకువచ్చడమే ప్రస్తుతలక్ష్యమని, వాణిజ్యంలో ఎక్కువ భాగం యంత్రాలు. విడిభాగాలేనని వీటిని దిగుమతి చేసుకోవడంవల్ల ఏటా 290 కోట్ల ఖర్చుఅయ్యేదని పేర్కొన్నారు. వీటిలో ఎక్కువ భాగం అమ్ముకానికాక వినియోగానికేనని అన్నారు.

1968-69 దిగుమతులవల్ల భారతదేశానికి రు. 1863 కోట్లు ఖర్చు అయిందని, వీటిలో 50 శాతం ఆహార, రక్షణ అవసరాలకు, ఇతర అవసరాలకేనని తెలియజేశారు.

కొన్ని సరుకుల్ని విదేశీ దుబారాకింద పొందడం కూడా జరిగిందన్నారు. వస్తువుల్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం కొంచెం క్లిష్టమైన పని అన్నారు ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్లో పోటీ ఎక్కువగా వున్నప్పుడు చాలా కష్టమని అన్నారు. ఇప్పుడు ఎగుమతి వాణిజ్యం పరిశీలన చేయవచ్చునని శ్రీ భగత్ కమిటీకి తెలియజేయబడ్డాయి.

దేశంలో ఖర్చు వ్యవస్థ వున్నంతవరకూ వర్గరహిత సమాజం స్థాపించడం సాధ్యంకాదని శ్రీ వీరాంజనేయులు (బీహార్) తెలియజేశారు. కనుక ముందు పథకాలను అమలు పరచడానికి దృష్టిని ఎక్కువ కేంద్రీకరించాలన్నారు.

'బుద్ధిమంతుడు' చిత్ర శతదినోత్సవం

విజయవాడ విజయటాకీసులో

విజయవాడ, డిసెంబరు 28

చిత్రకల్పన వారి 'బుద్ధిమంతుడు' శత దినోత్సవం నేడు విజయవాడ విజయాటాకీసులో జరగింది. ఈ ఉత్సవంలో చిత్రంలో, ద్విపాత్రాభినయం చేసిన శ్రీ అక్కినేని నాగేశ్వర రావుతోపాటు నటీనటులందరూ పాల్గొన్నారు.

ఈ శతదినోత్సవ సభకు రాష్ట్ర మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు. సభలో ప్రధాన అతిథిగా మరొక రాష్ట్ర మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, ప్రముఖ నటి జమున పాల్గొన్నారు. బహుమతి ప్రదానం శ్రీమతి జమున చేశారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర

సిండికేట్ కుట్రలు నిలువరించండి

వరంగల్ సభలో శ్రీ గిరిప్రసాద్ హెచ్చరిక

వరంగల్, డిసెంబర్ 28

22 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ పరిపాలనవలన దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. ఈ పరిణామ క్రమంలోనే కాంగ్రెస్ రెండుగా (బ్రష్టై సిండికేట్-ప్రధానవర్గం కాంగ్రెస్‌లుగా అవతరించాయి. మతతత్వపార్టీలైన స్వతంత్ర జనసంఘ్ సిండికేట్‌తో మిలాఖతై దేశాన్ని 'మనువాదస్థితి'లో నడిపించాలనీ, కార్మికులు పన్నుకున్నవి ఈ అభివృద్ధినిరోధకమని వ్యాఖ్యానిస్తూ కొట్టివేయడానికి, కాంగ్రెస్ స్థానే ప్రత్యామ్నాయ ప్రభుత్వాల స్థానంలో - దేశంలో ఏ పరతంత్ర శక్తులూ, ఐక్యమై కనీస కార్యక్రమంపై ముందుకు పాగాల్సిన తరుణంఆసన్నమైందని" అని 21 వ తేదీన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీయస్. గిరిప్రసాద్ (రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు) ఉద్ఘాటించారు

ఈ నెల 20 21 తేదీలలో జరిగిన వరంగల్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ముగింపు సందర్భంలో వరంగల్ పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. సభకు పట్టణసమితి కార్యదర్శి శ్రీ యం. కాళిదాసు అధ్యక్షతవహించారు.

రాష్ట్రంలో సిండికేట్ ముఠా కుట్రను ఛేదించండి

ఆయన తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, దేశంలో సిండికేట్ ముఠా ఆగడాలు పెచ్చుమీరి పోతున్నకొద్దీ రాష్ట్రంలో కూడా శ్రీ వీరం సంజీవరెడ్డిగారు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను తల్లకిందులు చేయాలనీ తలంచింది. ఈ ప్రయత్నం ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఉపయోగించుకొనుటకు ప్రత్యేక టి. పి. సి. సి. ని గుర్తించాలని కోరుతూ గల "రాజీనామా నీకివి" శ్రీ గిరిప్రసాద్ బట్టబయలు చేశారు.

1956 లో తెలంగాణా పి సి సి. ని రద్దు చేయించుట, తెలంగాణ ప్రాంతానికి నేడు అన్యాయంగాలలో జరిగిన తీవ్ర అన్యాయాలకు సూత్రధారియైన ఈ రాజీనామా లేఖ సిండికేట్ ముఠాగారేనని తెలంగాణా ప్రజలను ఉద్బోధించ సమకట్టినట్లు పోజులు పెట్టుతూ, వర్తిస్తున్న తెలంగాణీయుల ఆంతర్యాన్ని యావదాంధ్ర జాతి గుర్తించాలని విజ్ఞప్తిచేస్తూ తన ప్రసంగాన్ని శ్రీ గి. ప్రసాద్ ముగించారు.

జనసత్యాలు శ్రీతోట సత్యనారాయణరావు మాట్లాడుతూ, నేటి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాల నిర్మూలనలో నేటి ప్రభుత్వపు ఉదాసీన్యాన్ని తీవ్రంగా [illegible] తెలంగాణా ప్రాంతంలో మరొకసారి "తిరుగుబాటు" పురిగొల్పే పరిస్థితులను సృష్టించరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

తరువాత మాట్లాడిన వరంగల్ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు జిల్లాలోని "తల్లోలిత ప్రాంతాలలో" ముఖ్యంగా ములుగు తాలూకాలో అమాయక ప్రజానీకంపై శ్రీ పుచ్చ. పిల్లలు అనే విజక్షణ లేకుండా అనువిధ్వంసం జరగుచున్న పోలీసు హింసాకాండను తీవ్రంగా ఖండించారు.

తదనంతరం సదాధ్యక్షులు మాట్లాడుతూ, వరంగల్‌పట్టణ నీటిగొరత నివారణకై కార్యక్రమం చేపట్టాలని కోరారు.

ముస్లింల మతాంతీకరణ

జనసంఘ్ సుతోన్మాదం

దాదుక్యనగర్, డిసెంబరు 27

దారదేశంలోని ముస్లింలందరిని బలవంతంగానైనా (హిందూమతాంతీకరణ) మార్చాలని జనసంఘ్ కార్యవర్గం నేడిక్కడ దేశ పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో కోరింది.

విదేశాలనుండి విదేయులను కొందరున్నారని ఆరోపిస్తూ, ఆయుధాలను సంకుచిత మత, రాజకీయ, ప్రాంతీయ, భాషాప్రాయాలను అతిక్రమించిన జాతిపట్ల విదేయులను చేయడమే మతాంతీకరణ ఉద్దేశమని ఆ తీర్మానం పేర్కొన్నది.

శ్రీ బలరాజ్ మధోక్ ఈ తీర్మానాన్ని సభకు వారికి వివరించి చేశారు.

మతాంతీకరణ అన్న డిమాండ్ ప్రత్యేకించి భారత దేశంలోని ముస్లింలకు వర్తిస్తుందన్నారు. 1946 ఎన్నికల్లో 93 శాతం ముస్లిం లీగుకు, పాకిస్తాన్‌కు ఓటు చేశారని, కాబట్టి వీరు మతాంతీకరణ దేశ శాంతికి బెదరికలు అనవసరమని పేర్కొన్నారు.

ముస్లింలు, వారు తమంతట తాముగా భారత పౌరులుగా గుర్తించేట్లు చేయడానికి ప్రయత్నాలు జరగక పోవడం దురదృష్టకరమని శ్రీ బలరాజ్ మధోక్ చెప్పారు.

మతకలహాలు, దళిత ఉల్లంఘనల దృష్ట్యా దేశంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందంటూ ఈ పరిస్థితి నివారణగా ఆయుఆంగాల కార్యక్రమాన్ని సూచించింది. కాశ్మీర్‌కు భారత రాజ్యాంగం విస్తరణ ప్రాంతీయ ఆర్థిక అసమానతల ఎరిపివేతకు ఉన్న జాతీయ కమిషన్, అన్ని రకాల అంతర్రాష్ట్రీయ వివాదాల పరిష్కారానికి శాశ్వత ట్రిబ్యునల్ అన్నవి ఈ కార్యక్రమంలో భాగాలు.

జనసంఘ్ కార్యవర్గం ఇంతవరకు రాజకీయ పరిస్థితి, ఆంతరంగిక పరిస్థితి తీర్మానాలు ఆమోదించింది. ఆర్థిక పరిస్థితిపై తీర్మానాన్ని సోమవారంనాడు విడుదల చేస్తారని భావించబడుతున్నది.

కమ్యూనిస్టులపై ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దనీ వారి ఆంతరంగిక తీర్మానంలో చెప్పలేదని,

సభ్యత్వం తగ్గుదల

దేశంలో సంభవించిన ప్రత్యక్ష పైపరోక్షాలు జనసంఘ సభ్యత్వాన్ని తగ్గించాయని పార్టీ కార్యదర్శి శ్రీ సుందర్‌సింగ్ భండారీ చెప్పారు.

తుఫానులు, వరదలు, కరువులు వలన జనసంఘ్ సభ్యత్వం దాదాపు రెండు లక్షలు పడిపోయిందన్నారు.

1968 లో 11 12 లక్షలు సభ్యత్వం వుండగా, 1969 ఏప్రిల్, నవంబరుల మధ్య 9 50 లక్షలు వున్నదన్నారు.

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన "ఆత్మప్రబోధ" సిద్ధాంతం, క్రమశిక్షణా రాహిత్యమే దేశంలో ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి కారణమని జనసంఘ్ భావించింది.

జనసంఘ్ 16 వ మహాసభలకు, రేపు సమర్పించే కార్యవర్గ నివేదికలో ఈ విషయం పేర్కొనబడింది

దేశంలోని విదేశీ బ్యాంకులను తక్షణం జాతీయం చేయాలని జనసంఘ కార్యవర్గం కోరింది

స్వతంత్రపార్టీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

బొంబాయి, డిసెంబరు 28

బొంబాయి స్వతంత్ర పార్టీ శాఖకు చెందిన ఇద్దరు ఆదివారం జేరట్లు కాంగ్రెసులో జేరడానికి నిర్ణయించుకున్నారని స్వతంత్ర పార్టీ స్థానిక శాఖ మాజీ కార్యదర్శి శ్రీ యం. యస్ రిడ్డి నేడు తెలిపారు.

శ్రీ రిడ్డి తొగడని కాంగ్రెసుపార్టీలో జేరారు.

స్వతంత్రపార్టీ ప్రధానవ్యతిరేక, అమెరికా అనుకూల విధానాలను అవలంబిస్తున్న కారణంగా శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన ఉన్న కాంగ్రెసులో జేరడానికి శ్రీ యస్. మలాడ్‌కర్, కుమారి మాంజీరావుడు నిర్ణయించుకున్నారని ఆయన తెలియజేశారు.

కేరళ మార్క్సిస్టుల ఒంటెత్తు దోరణి

త్రివేంద్రం, డిసెంబరు 28

రెండు రోజుల పాటు కేరళలో పర్యటించనున్న దక్షిణ వియత్నాం రాజకీయ పక్షపు ప్రభుత్వ ప్రతినిధులను ఆహ్వానించేందుకు, అఖిలపక్ష పార్టీ కమిటీలో కలిసేందుకు మార్క్సిస్టుపార్టీ నిరాకరించింది

ముఖ్యమంత్రి అచ్యుతమేనన్ ఎర్నాకుళం చూపేందుకు, కమిటీ ఇచ్చాలో ఒక సమావేశం జరిపింది అనధికార వార్త ప్రకారం, ముఖ్యమంత్రి, అన్ని పక్షాలను తమతో సహకరించమని కోరినట్లు తెలుస్తున్నది.

పోలీసు, ఆస్పత్రి అధికారుల నిరాదరణకు నిర్భాగ్యుడు బలి

భీమవరంలో

భీమవరం, డిసెంబరు 28

వత్సవు గోదావరిజిల్లా భీమవరం బురదపాడు ఒడారులో కుక్కల వీరన్న అనే వ్యక్తి ఈనెల 19వ తేదీన స్పృహలేని పరిస్థితిలో పడివుండగా, ముసిసిపాలిటీవారు చూసి అతడు చనిపోయాడనే ఉద్దేశంతో పోలీసువారికి రిపోర్టు చేశారు.

కానీ, పోలీసుఅధికారులు మునిసిపాలిటీవారితో మేము చెప్పేదేమీలేదు చనిపోతే తీసుకుపోయి నారపేయండని' సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

దాంతో మున్సిపాలిటీవారు శ్రీకుక్కల వీరన్నను రెక్షాలోకి వేసుకొని ఒడుపటి రెక్షా జువ్వలలో పడవేశారు

కానీ అతను కొంతసేపటికి కదలడంతో అతనిని ధర్మాస్పత్రికి తరలించారు.

అతనిని 20 వ తేదీన ఆస్పత్రిలో చేర్చుకున్నప్పటికీ ఏ విధమైన వైద్య సదుపాయంగానీ, కనీసం మంచం ఇవ్వటంగానీ లేకుండా కటికి నేలపై వుంచారు

ఆస్పత్రిలో వైద్యం సక్రమంగా లభించని పరిస్థితిలో ఆ నిర్భాగ్యుడు 23వ తేదీన మృతి చెందాడు

ఈ ఆస్పత్రిలో అనేకమంది నిర్భాగ్యులు వైద్యం కొరకువచ్చి ప్రాణాలు కోల్పోయిన స్థితిని కమ్యూనిస్టు నాయకులు, పత్రికా విలేకరులు డి ఎం. ఓ కృష్ణకి తెచ్చి వివరించి విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఇక ముందైనా, పేదవారికి దిక్కులేని నిర్భాగ్యస్థితిలోవున్న వారి పట్ల పోలీసు అధికారులు, ఆస్పత్రి అధికారులు శ్రద్ధ వహించి తమ బాధ్యతను గుర్తించి నేర చేస్తారా? లేదా? అని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

భీమవరం వాణిజ్య మండలి అనుబంధ సంఘాల ఎన్నికలు

భీమవరం, డిసెంబరు 28

భీమవరం వాణిజ్యమండలికి అనుబంధంగా ఎండిన రైస్‌మిల్లర్ల జనరల్ మర్చంట్స్, కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌ల ఎన్నికలు ఇటీవల జరిగాయి.

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ కె. శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ కుడుపుల గంగారాజు, కార్యదర్శిగా శ్రీ భూపతిరాజు సూర్యనారాయణరాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ వి. హెచ్. శ్రీరామరాజు, కోశాధికారిగా శ్రీలోసం వెంకట సుబ్బారావు ఎన్నికయ్యారు.

జనరల్ మర్చంట్స్ అసోసియేషన్

జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ తాతవరం వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. తాతారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ జ శేషావతారం, కోశాధికారిగా టి. ఎస్. ఎస్. రామారావు ఎన్నిక అయ్యారు.

కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్

కెమిస్ట్స్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. వి రామరాజు, కార్యదర్శిగా శ్రీ వి. భాస్కరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె పెదమాస్టు కోశాధికారిగా శ్రీ వి రామమోహన్‌రావు ఎన్నిక అయ్యారు.

కమ్యూనిస్టు పార్టీకి విరాళంగా 14 బస్తాల ధాన్యం వసూలు

గుత్తిలో

గుత్తి, డిసెంబరు 27

అనంతపురం జిల్లా గుత్తిలో కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీయుతులు వి. ఎస్. రంగస్వామి, ఆంజనేయ్య, దొడ్డన్న, పెద్ద మస్తాను తదితరులు యిప్పటికి రైతుల నుండి విరాళంగా 14 బస్తాల వడ్లు వసూలు చేశారు

మరో 20 బస్తాలు వసూలు చేయడానికి కృషి చేస్తున్నారు.

రు. 4,500 వసూలుకు నిర్ణయం

గుత్తి పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతి పరులు ఈ నెల 15 న సమావేశమై పట్టణంలో రు. 4,500 పార్టీ నిధి వసూలు చేయాలని నిర్ణయించారు. అందులో రు 2 000 ధాన్యరూపంలో వసూలు చేయాలని నిర్ణయించారు

గత నెల సమావేశమైన గుత్తి తాలూకా కమ్యూనిస్టు సమితి తాలూకాలో రు. 5 500 పార్టీ నిధి వసూలు చేయాలని నిర్ణయించింది

రాజమండ్రిలో 1970 ఏప్రిల్‌కు సిసాలతో పాలు

పాలప్రాజెక్టు అధికారి వెల్లడి

రాజమండ్రి డిసెంబరు 27

"1970 ఏప్రిల్ నాటికి ప్రభుత్వ పాల ప్రాజెక్టులో బాట్లింగు యూనిట్ ఏర్పాటు చేయబడునని అప్పటి నుండి ప్రభుత్వపాల ప్రాజెక్టు ద్వారా, సీలుచేసిన సీసాల ద్వారా పాలు సరఫరా కావుతాయనీ, సీసాపాలు లీటరు రు. 1.10 పరకు వుంటుందనీ, ముందుగా పరకు చెల్లించిన వారికి పాలను నష్టము చేసి రాబోయే వర్షమిచ్చు పాలు నష్టము చేస్తామని" ఇక్కడి పాల ప్రాజెక్టు ఇన్‌చార్జి శ్రీ యు. వి. సీతారామస్వామి 24 వ తేదీన ప్రాజెక్టుధ్యాలయంలో జరిగిన ఎత్తిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు

విలేకరు లందరికీ పాల ప్రాజెక్టులో యంత్రాలు పనిచేసే ఎర్పాటు చూపించారు.

"ప్రస్తుతం 1,600 లీటర్ల పాలను మాత్రమే తీసుకుంటున్న ప్రాజెక్టులో 12,500 లీటర్ల పాలను శుద్ధపరచవచ్చునని, దీనిని 20,000 లీటర్లకు పెంచవచ్చునని. అప్పుడు విశాఖ, తుని వగైరా పట్టణాలకు పాలను సప్లయి చేయవచ్చునని" కూడా శ్రీ సీతారామస్వామి తెలియజేశారు.

కేరళలో అటవీ బంజర్ల పంపిణీ

40 వేల ఎకరాలను పేదలకు పంచబోతున్నట్లు రెవెన్యూ మంత్రి వెల్లడి

కొట్టాయం, డిసెంబరు 28

భూవసతిలేని పేద కుటుంబాలకు 40,000 ఎకరాల అటవీప్రాంత భూములను కేరళ ప్రభుత్వం పంచబోతున్నదని కేరళ రెవెన్యూ, ఆహారశాఖ మంత్రి శ్రీ కె. టి. జాకబ్ యార్‌లో ప్రకటించారు.

ప్రభుత్వ భూములను అక్రమించుకున్న వారికి శాశ్వత పట్టాలను పంపకం చేస్తున్న సందర్భంలో శ్రీ జాకబ్, అటవీ ప్రాంత భూములను రెవెన్యూశాఖకు బదిలీచేసే కార్యక్రమాలు చేపట్టామని కూడా ఆయన తెలిపారు.

హరిజనులకు వెనుకబడ్డ వర్గాలకు, మాజీ ఉద్యోగులకు, ఇంకా కొత్తగా భూవసతిలేని విద్యావంతులకు ఈ భూములను పంచడం జరుగుతుందని వారన్నారు

కలెక్టర్ అధ్యక్షతన ఎర్పాటైన జిల్లా కమిటీలు భూమికోసం దరఖాస్తులను ఎరికించి ఎన్నికచేస్తాయి

ఈ సందర్భంలో 600 కుటుంబాలకు శాశ్వత పట్టాలు యివ్వడం జరిగింది

బస్సు ప్రమాదంలో 100 మంది దుర్మరణం

సోవియట్ ఆర్మీనియాలో

మాస్కో, డిసెంబరు 26

సోవియట్ ఆర్మీనియా రాజధాని ఎరెవాన్ సమీపంలో ఒక ప్రయాణీకుల బస్సు ఒక పెద్ద కొండమీద నుంచి కిందకు ఎడిలోపడంతో 100 మంది ప్రయాణీకులు దుర్మరణం పాలయ్యారు.

ఈ సంఘటన గత మంగళవారం జరగడం జరిగిందని ప్రయాణీకులు తెలియజేశారు.

ప్రమాద వివరాలపై దర్యాప్తు జరపడానికి ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసింది.

వ్యవసాయ సంస్కరణలు

(4 వ పేజీ తరువాయి)

వ్యవసాయకూలీలు, ఏకరాడ్డిహామీ ఎంత బడింది. ప్రభుత్వభూములు పాలాపట్టుకు, పెద్దమొత్తములు, ధనికరైతులే ఆక్రమించుకున్నారు. వ్యవసాయాన్ని నష్టం చేసేందుకు ఇప్పుడు పెరుగుతున్న వేల కోట్ల రూపాయలు, భూస్వాములు, ధనికరైతుల జేబుల్లోకే చేరుతున్నాయి వాళ్ళ ఆదాయాలు అభివృద్ధి చెందుతూనే వున్నాయి ఇతర వర్గాలకు నష్టాన్ని అత్యల్పంగా పెచ్చించబడుతోంది. ఎవ్వరైనా (గీసే) పిల్లవానికి ఆహారధ్యాన్యాలు ఇత్తి అధికం చేసిన మాట వాస్తవం. అయితే ఇది భూస్వాములు ధనికరైతులు గొప్పన దుంచేసింది ఈ పైన పిల్లవాడు, ఉన్నవారికి లేనివారికి మధ్య అగాధాలను అధికంచేసింది. ప్రాంతీయ అసమానతలను కూడా పెంచింది దీని మూలంగానే ప్రత్యేక తెలంగాణా వంటి రాజకీయసమీకరణాలు తలెత్తాయి

ఋణ సౌకర్యాలవంటివి కూడా. ధనికులకే అందచేయబడుతాయి, పేదలు వడ్డీ వ్యాపారస్థుల కబంధ హస్తాలలో ఇరుక్కోక తప్పడం లేదు

పాత కాలానికి చెందిన, భూస్వామ్య వర్గంమంచి పెట్టుబడిదారీ వర్గం వృద్ధిచేయడమే. కాంగ్రెసు పెట్టుకున్న లక్ష్యం సిద్ధిస్తున్నట్టే కనబడుతున్నది. ఇదే సమయంలో ఎంతో భారం గ్రామీణ, పేద ప్రజల నిత్య జీవితాన్నిస్తున్నది. ఇదీ వ్యవసాయ రంగంలోనున్న ఉద్రిక్తతకు అసలుకారణం. పోరాటాలూ, తిరుగుబాట్లూ, నక్సల్బరీ చేస్తున్నది ఇదే.

నామమాత్రపు సంస్కరణలు, వ్యవసాయ రంగాన్ని ఈ దీనస్థితినుంచి రక్షించలేవు. ఏ ఆర్థికంపలు లేని ప్రగతిశీల భూసంస్కరణ చట్టాలుచేయాలి, తద్వారా, భూమిని, పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు, వెనకబడిన జాతులకు పంచాలి, వ్యవసాయ రంగాన్ని జనీనం చేసేందుకు, పెద్ద ఎత్తున తర్జుమా తీసుకోవాలి, అప్పుడే ఈ గడ్డు పరిస్థితినుంచి బయటపడటం అప్పుడే దేశానికి అభ్యుదయం.

ప్రస్తుత ప్రభుత్వస్థితి, ముఖ్యంగా రాష్ట్రాల ప్రభుత్వస్థితి-ధనికవర్గ ప్రభావం బాటమీద ఉన్నందువల్ల, వాటంతటవే ప్రగతిశీల సంస్కరణలు చేపట్టే దోరణిలో లేవు దక్ష ప్రజా ఉద్యమాలూ, మొత్తం కర్షక, కార్మిక పోరాటాలు మాత్రమే ప్రభుత్వంమీద పత్తిడితెచ్చి, కనీసం కొన్ని సంస్కరణలయినా జరిగేట్లు చూడగలవు.

(డిసెంబరు 22, 1969)

అలూరు తాలూకాలో ప్రాజెక్టు భూములకు రెండవ పంటి నీరు

వదలడంలో అవకతవకలపై రైతువాయకుని ప్రకటన

ఆలూరు, డిసెంబరు 28

తుంగభద్ర దిగువ కాల్వ ప్రాంతంలో పంటలకు నీరు వదలడంలో జరుగుతున్న అవకతవక ఎద్దాని నిరసిస్తూ తాలూకా రైతు సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. వాసులింగం క్రింది ప్రకటన గావించారు.

నిర్ణీత నీటి తీరువా వసూలు పద్ధతి అమోదించినప్పుడు రైతులకు నీటిసరఫరా కట్టుకట్టాలి కాని నీటితీరువా వసూలుచేస్తున్నారు. అలాగే నీరు పొలానికి వాడినా, వాడకపోయినా కాలువలో నీరువదిలి పెట్టడం అలవాటయి పోయింది. ఫలితంగా పొలాలలో నీరు నిరర్థకంగా పారి, వున్న కాస్త ఇండి రవాణా సౌకర్యాలు చెడిపోయాయి

వృథాగాపోయే నీటిని నీడన్నదోట రెండవ పంటకు తరి పొలానికి వదలాలని రైతాంగం మొరపెట్టుకొన్నా, అధికారి భూముల అభివృద్ధి దెబ్బతినడంచేత, తరి ఆయకట్టుకు రెండవ పంటకు నీరు ఇడిచేందుకు నీరు కాదనే మొండి వాదనకు ప్రభుత్వం తయారయింది

ఈ తాలూకాలో రేగడి పొలాన్ని తీసివేసి అదే కాల్వకిందున్న యిసుక, ఎర్రనేలను అమరడిలో చేర్చాలని రైతులు మహజర్లు యిచ్చినా యింతవరకు ఆ విషయం పెండింగులోనే వుండబడింది.

రైతుకు ఆర్థిక వనరులు కల్పిందనిదే రేగడి పొలాలు అమరడిలో అభివృద్ధి అయ్యే అవకాశం లేదు.

పొలాలకు నీరు సరిగా వాడనందున 6 7 సంవత్సరాల పూర్వం ప్రభుత్వం ఏ డబ్బు డి. కాల్వలు చెడిపోయాయి నీరు పొలాలకు సక్రమం అయ్యేలా కాల్వలు మరమ్మత్తు చేయవలసివుంది

రస్తా సౌకర్యాలు ఏర్పరచకపోతే, గ్రామీణ రైతులకు ఎన్ని ఆర్థిక వనరులు వరకాలను ప్రభుత్వం చేపట్టినా అది రైతులకు భూతం ఉపకరించదు

అందువల్ల యిప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి పేలున్న చోట్ల తరి ఆయకట్టుకు రెండవపంటకు నీరు అందించే ఏర్పాట్లు చేయవలసిన అవసరమెంతైనావుంది.

రేడియో

మంగళవారం డిసెం॥ 30

శక 1891 ★ పుష్య 9

విజయవాడ

357.1 మీ (840 కి॥హెర్జ్)

ఉదయం. 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు. 7.00 తె. వా; 7.15 వి సీతా హాలక్ష్మీ-వయోలిన్, 7.45 సంగీత శకల . జానపదగీతాలు. 8.00 హిం. వా; 8.15 అం. వా; 8.30 కె కేశ్ కుమారి; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితా వాణి - శ్రీం కార్యక్రమం; 1.30 అం.వా; 1.40 ఎనిమిదంబులు; 1.50 తె. వా; 2.00 బాలావరణ సూచన; 2.01 విరామ సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.30 వి సీతామహాలక్ష్మి-వయోలిన్. 5.45 స్థానిక ప్రకటనలు; 6.00 అం వా. 6.05 ప్రాం. వా; 6.15 పురాణ కాలక్షేపం; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 కల్పలత. 7.00 తె. వా; 7.15 వంట సీమలు; 7 45 చిత్ర తరంగిణి; 8 00 అంగ ప్రసంగం; 8 15 రేడియో వారా వాహిని; 8.25 గాన సుధ; 8.30 హై. రిలే; 8.45 హిం వా; 9.00 అం.వా; 9.15 లలిత సంగీతం; 9 30 ఎడేలీమెమో రియల్ లెక్చర్; 10 15 గానసుధ; 10.30 అం. వా; 10 35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి॥హెర్జ్)

92.50 మీ (4800 కి॥హెర్జ్)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె వా; 7.15 వి రిలే; 7.45 సంకీర్తనం; 8 00 హిం. వా; 8.15 అం. వా; 8.30 వి రిలే; 9.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

11.45 ఉన్నత పాఠశాలలకు 9 వ తరగతికి సాంఘికశాస్త్రపాఠము; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం. 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 వనితావాణి. 1.30 అం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన, లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు ఇంగ్లీషు పాఠము 8 వ తరగతి. 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు, 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ నగరపరిధిమాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 గ్రామస్థులకేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 సంగీతోత్సవం; 8.30 వార్తావాహిని; 8.45 లలిత సంగీతం; 8.45 హిం. వా; (కడప - విశాఖపట్టణాలు మాత్రమే); 9.00 అం. వా; 9 15 చిత్రసీమ; 9.30 సంగీతోత్సవం; 11.30 వాతావరణ సూచన, జన గణ మన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కి॥హెర్జ్)

సా॥ 5.55 నుండి రాత్రి 11.30 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కి॥హెర్జ్)

సా॥5.55 నుండి రాత్రి 11.30 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కి॥హెర్జ్)

ఉదయం: 6.30 వందేమాతరం. 6.40 అం. వా. 6.45 సుగం సంగీత్; 7.00 వయోలిన్. 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 2.00 సారంగి; 2.10 ఉ. వా: 2 20 సారంగి; 2.30 శ్రీదార్యక్రమం (హిందీ); 3.00 సమాప్తి.

రాత్రి 8.00 హనుమారావు - ప్రవచనం (హిందీ); 8.15 రేడియో న్యూసరీల్; 8.25 సారంగి; 8.45 హిం. వా. 9.00 చిత్రవథ పేజీ; 9.15 ఉర్దూలో కార్యక్రమం; 10 00 వేణువుపై మాల్కౌన్స్. 10.30 అం వా. 10.35 పటేల్ మెమోరియల్ లెక్చర్; 11.20 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కి॥హెర్జ్)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని. 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 వాద్యసంగీతం; 8.00 హిం. వా; 8.15 అం. వా: 8 30 ప్రసార సమాప్తి.

211 3 మీ. (1420 కి॥హెర్జ్)

మధ్యాహ్నం. 1 00 పాశ్చాత్య సంగీతం; 1.20 అం. వా: 1 40 వాద్యగోష్ఠి. 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211 3 మీ. (1421 కి॥హెర్జ్)

సాయంత్రం గం॥ 5.30 నుండి 6.05 వరకు

80 98 మీటర్లపై గూడా

5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా; 6.05 మానిల రెకార్డింగ్; 6.30 స్వీయ కవిత; 7.00 తె వా: 7 15 సంగీతోత్సవం; 8.30 రేడియో న్యూస్ రీల్. 8 45 హిం. వా; 9.00 అం వా: 9.15 ఫిల్మ్ రిలే; 9.30 పటేల్ మెమోరియల్ లెక్చర్; 10.15 పాశ్చాత్య సంగీతం; 10 30 అం. వా; 10.35 వాతావరణ సూచన-జన గణ మన - ప్రసార సమాప్తి.

వ్యవసాయ రంగం

రాజస్థాన్ చవిటిపర్రలలో బంగారుపంట: శాస్త్రవేత్తల అపూర్వ కృషి ఫలితం

రాజస్థాన్ కాలువనుండి బయలుదేరే అనూప్‌షహర్ కాలువ క్రింద 4 లక్షల యకరాలు సాగులోకి రావాలి. ఇంతవరకు 2,50 000 యకరాలను సాగులోకి తెచ్చేవిధంగా అనూప్‌షహర్ కాలువకూడా. డిస్ట్రిబ్యూటరీలను నీరు వదలడం జరిగింది. ప్రసంగ ఆహార వ్యవసాయ సంస్థలోనున్న విదేశీ సైంటిస్టులు మిత్రరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఈ కాల్వక్రింద 10,000 ఎకరాలలో సరకైన భూసార పరిశీలనలు జరిపి సాధారణ విస్తీర్ణం వ్యవసాయానికి ఏమాత్రమూ పనికిరాదనిపిస్తుందాం భూమిలో ఉప్పుఎక్కువగా ఉండడం సాగుకు యోగ్యంగా చేయడానికున్న ఇబ్బందులను ప్రధాన కారణాలుగా వారు తమ నివేదికలో పేర్కొన్నారు. ఇందువల్ల సాగుకూలను డిస్ట్రిబ్యూటరీలో వదలిన నీరు పూర్తి అవుతుందని భయపడడం జరిగింది.

అయితే ఈవిషయాన్ని కేంద్రఇరిగేషన్ శాఖ మాత్యులు డాక్టర్ కె యల్. రావు ఇంతటితో వదలడానికి అంగీకరించలేదు. విదేశీ శాస్త్రజ్ఞులు సాగు యోగ్యం కాదని నిర్ధారణచేసిన చవిటి భూములు ఎంతవరకు సాగుయోగ్యం కాగలవో తిరిగి పరిశీలించాలని శ్రీ రావు అభిప్రాయపడి, ఈ బాధ్యతను జలవిద్యుత్ కమిషన్ క్రింద పనిచేస్తున్న కేంద్ర సాయిల్ మెకానిక్సు రిసర్చిసంస్థకు అప్పగించారు.

ఈ సంస్థను సాయిల్ రిసర్చి స్టేషన్ డైరెక్టరు డాక్టరు బి. సి. దాస్, యమ్. పి. సెక్షన్, సీనియర్ రిసర్చి ఆఫీసరు అయిన డాక్టర్ తోయాపాటి సీతారామాంజనేయులు స్వీకరించారు.

అనూప్‌షహర్ డిస్ట్రిబ్యూటరీకి ఎడమ ప్రక్కన "అనూప్‌షహర్ 8 మైళ్ళ దూరములో గల 15 యకరాలను సాగుయోగ్యంగా చేయడానికి ఎంచుకున్నారు. ఈ భూమి దమనుగా గట్టిగావుంది. స్థానికంగా ఇట్టి భూమి ని "ఆర్" భూమి అంటారు

ఈ భూమిలో మన్నుకైన గడ్డినరక మొలవదు. పడావుగా ఎడిచివుంది

భూసార పరిశీలన తరువాత ఈ భూమిని చేపు చేపు అందాలుగా విభజించి చేపు చేపు ప్రయోగాలు జరిపారు. భూమిలో ఉప్పుచేసి నీటిని వదిలారు, తాయిదా ఎర్రి రొట్టను పెంచ

విశాలాంధ్ర
1969 డిసెంబరు 29 సోమవారం

కార్మికశాఖామాత్యులా? యజమానులకు భృత్యులా?

చవచేస్తే ఉన్నమతిపోయిందని ఒకసామెతుంది కొందరి విషయంలో అనుకోకుండా అధికారం చేజిక్కినా అంతే జరుగుతుందేమో అనిపిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వంలో కార్మికశాఖా మాత్యులయ్యే వరకూ, అయిన తర్వాతకూడా, శ్రీ జి సంజీవరెడ్డి చాలాచాలా కార్మిక సంఘాలకు అధికారహోదాలో వున్నారు అందులో అసలు సంఘాలు కొన్ని, అదివరకే వున్న వాటికి పోటీసంఘాలు కొన్ని. మంత్రి అయిన తర్వాత ఈ విషయం శాసనసభలో ప్రస్తావన వచ్చిందిగూడా. తాను బయటనుంచీ వెళ్లి ఆ సంఘాల్లో స్థానం సంపాదించిన సంగతి ఎవరికీ తెలియని విషయంగాదు.

కాని చాలాకాలంగా స్టేట్‌బ్యాంకు ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తూ పనిచేస్తున్న సంఘానికి పోటీగా మేనేజిమెంటు మద్దతుతో కొందరు పిచ్చిన్నకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 25 వ తేదీన మాట్లాడుతూ కార్మిక సంఘాలలో కార్మికులు కానివారు పాల్గొనకుండా నిషేధిస్తూ శాసనం చేయటానికి సంకల్పించినట్లు సెలవిచ్చారు. పైగా ఇకముందు జీతాల నుండి సభ్యత్వం మినహాయించి మేనేజిమెంటువారే యూనియన్‌కు జమకట్టే పద్ధతికూడా ప్రవేశపెడతారట.

బయటి వారెవ్వరూ లేకుండా తమ పనివారే యూనియన్ నిర్వాహకులుగా వుండాలనేది చాలాకాలంగా యజమానులు పెడుతున్న వాదన. ఏ పారిశ్రామిక వివాదం వచ్చినా, సమ్మె జరిగినా తమ ఉద్యోగులే అయితే అదిరించీ, బెదిరించీ లొంగదీయ వచ్చునేదివారి ఉద్దేశం. దానికి అనుగుణంగానే ఇప్పుడు మంత్రి శాసనం చేస్తామంటూ చెబుతున్నారు దీనితోపాటు సభ్యత్వం వసూలు కూడా యజమానులకే దఖలుపరిస్తే ఇక యజమానుల చెప్పుచేతల్లో బ్రతికే యూనియన్లే మిగులుతాయి.

పారిశ్రామిక యజమానులకు విశ్వాసపాత్రుడైన సేవకులుగా కార్మికమంత్రి సార్థకనామం పొందాలనుకుంటే ఈ రెండు హంశాలకూ శాసనరూపం యివ్వవచ్చు.

తాను కార్మిక సంఘాలలో వుండేందుకు శ్రీ సంజీవరెడ్డికి ఈ సూత్రం అడ్డురాలేదు. మంత్రిపదవితో ఈ ఆలోచన - కాదు దురాలోచన ప్రారంభమయింది.

మంత్రిపదవి ఎంతకాలం వుంటుందో చెప్పలేంగాని ఈ శాసనాలే చేస్తే కార్మికవర్గానికి ద్రోహంచేసిన కీర్తిమాత్రం చిరస్థాయిగా మిగులుతుంది.

ఒకవైపు కార్మికుల, ఉద్యోగుల సంఘాలలో చీలికకు మంత్రిగా తనకున్న హోదాను ఉపయోగించటమేగాక మరొక వైపు ఇలాంటి శాసనాలను తలపెట్టటంద్వారా కార్మికవర్గానికికీడూ యజమానులకు మేలూ చేసిపెడుతున్నారు.

శ్రీవారి ప్రవర్తనా సరళిచూస్తే కార్మిక మంత్రి అనటం కంటే యజమానుల భృత్యులని చెప్పుకోవటం మంచిదేమోనని పిస్తుంది.

దేశ రాజకీయా లొకవైపు నడుస్తుంటే మంత్రిగారి మనసు ఇంకొక దిక్కులో ప్రయాణం చేస్తోంది. ఈ మార్గంలో ప్రయాణం విరమించుకోవటం ఉచితమని హెచ్చరిక మాత్రం చేస్తున్నాం.

ప్రభుత్వ కళాశాలల టీచర్ల ప్రత్యక్ష కార్యాచరణ

జనవరి 20 లోగా సమస్యలను పరిష్కరించని పక్షంలో

హైదరాబాదు, డిసెంబరు 26

చాలా రోజులుగా అపరిష్కృతంగా వున్న కడపు బత్తెం సమస్యను జనవరి 20 వ తేదీలోగాపరిష్కరించకపోతే, 160కళాశాలల్లో పని చేస్తున్న 5 000 మంది ఉపాధ్యాయులు ప్రత్యక్ష చర్యకు పూనుకుంటారని నేడు ఒక పత్రికా గోష్ఠిలో హెచ్చరించారు. ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సంఘం, అధ్యక్షుడు శ్రీ కె జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ బలవంతరావు స్పష్టం చేశారు.

ప్రభుత్వ కళాశాల గెజెటెడ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ రావుగారు ప్రభుత్వం కడుపుదర్యం పెంచే విషయంలో, ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నదని చెప్పారు.

జూన్ 1969 లోపల కడుపుధర్యం యివ్వడం జరుగుతుందని, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు మార్చి 1969 న స్పష్టంగా పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి రెండు వారాల్లో దీని విషయం ప్రకటిస్తామని 8 సెప్టెంబరు 1969 న, శాసనసభలో చెప్పారు. అయితే, ముఖ్యమంత్రి గాని, విద్యామంత్రి గాని తమ వాగ్దానాలను విలువుకోలేక పొయ్యాడు అని విచారం వ్యక్తం చేశారు.

జేబు దొంగలు

బొంబాయి డిసెంబరు 26

బొంబాయి శ్రీనగర్ సమావేశంలో జేబు దొంగతనాలు చేస్తున్నారనే అనుమానంతో 18 మందిని అరెస్టుచేశారు.

వీరిలో ఇద్దరిని జేబుదొంగతనాలు చేస్తుండగా పట్టుకున్నారు వీరిని రిమాండులో వుంచటం జరిగిందని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు.

విశాఖ ఆసుపత్రిలో బాలుని మృతి

డాక్టరు నిర్దాక్షిణ్యం కారణంగా

విశాఖపట్టణం, డిసెంబరు 26

విశాఖపట్టణం కింగ్ జార్జి ఆసుపత్రిలో రెండవ యూనిట్‌కు చెందిన ఎస్. వెంకట రెడ్డి అనే డాక్టరు చికిత్స చేస్తున్న పుల్లేశ్వరి అనే రెండుసంవత్సరాల బంటిపిల్ల పరిస్థితి ఆందోళనకరంగా తయారవడంతో, యీనెల 15 వతేదీ మధ్యాహ్నం, ఆ పిల్లతల్లిదండ్రులు ఆ పిల్లను క్యాజువాలిటీ వార్డుకు తీసుకుంటూగా, ఆ వార్డు డాక్టర్ చిత్రా "ఇది ఎమర్జన్సీకేసు కాదని" రెండవ యూనిట్‌కుచెందిన పాత కేసుఅనీ, చెప్పి తదాయించి, వారిని ఒ. పి. నుండి బయటకు పంపేశారు.

గత్యంతరంలేక పిల్లను ప్రయివేటు ఆసుపత్రికి చేర్చాలని వాడ రిక్షాయెక్కిన పిల్లకూడాగానే పిల్ల చనిపోయింది ప్రమాద స్థితిలోనున్నదని కాజువాలిటీకి తీసుకువచ్చినా, దాఖానీలో మునిగి వారిని చూడకుండా పంపివేయడం డాక్టర్లకు సర్వ సాధారణం అయిపోయింది.

ఇటువంటి పుటనటు ఒక్క విశాఖపట్టణంలో మాత్రమే కాక, అన్ని పట్టణాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలోను మామూలైపోయి నట్లు ఒక డాక్టరు వ్యాఖ్యానించారు గుంటూరు గురైన దాసు,డాక్టర్ల నిర్దాక్షిణ్యానికి గురై చనిపోవడం జరిగింది. తమ వారసు ఢిల్లీ, హిందూబాగ్ రా వత్రికలు ప్రముఖంగా ప్రకటించిన, ఎట్టివత్యం తీసుకోకుండా కేసును మూసివేయించిన పుటన విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

వ్యవసాయ సంస్కరణలు - భారత ఆర్థిక వ్యవస్థలో కీలకాంశం

క్రొత్తగా ప్రాణంపోసుకుంటున్న మన దేశ సంస్థానాల్లో భూ సమస్య మళ్ళీ అత్యంత ప్రాధాన్యం వహిస్తోంది. వార్తాపత్రికలనిండా ఈ వ్యాసాలే వుంటున్నవి. భూ సంస్కరణల బట్టి యిక్కడ ముఖ్యోద్దేశం - అనగా దున్నేవాడికి భూమిని పంచడం ఎట్లా విలువైందో ఈ వ్యాసాలు వ్యక్తంచేస్తున్నాయి. దేశంలో అత్యధిక సంఖ్యలోవున్న వ్యవసాయకూలీలు దుర్భరమైన జీవితం స్థితి ఎంత విక్షిప్తమవుతు దిగజారిందో అని వ్యక్తంచేస్తున్నాయి. వ్యవసాయం ఎంత వెనకబడివుందో. దీన్ని తీవ్రతరతని నివారి వకపోతే దేశాభ్యుదయానికి అవకాశముండదనే విషయాన్నికూడ అని వ్యక్తం చేస్తున్నాయి గ్రామాల్లోని ఈ బడుగు జీవాలస్థితి మెరుగుపరిచకపోతే. విప్లవంలేదే అవకాశం వున్నదని అందరూ అంగీకరిస్తున్నారు.

"ప్రస్తుత వ్యవసాయిక ఉత్పత్తి క్షీణతకారణాలు' స్వభావం' అన్న దానిమీద దేశీయాంగ మంత్రిత్వ నివేదిక గమనార్హం. అందులో ప్రొఫెసర్ జి మిరిడిల్ 'ఏసియన్ డ్రామా'నుండి ఉటంకించిన వ్యాఖ్యలు. "భారతీయగ్రామం సంకీర్ణాలుపులాటివి దానిలోని భాగాల్లో అత్యధిక శక్తికత చోటుచేసుకున్నది ఈ ఉత్పత్తిలో ఎనుతూ ( ) ఉన్నవుటకే. ఈ అణువు ప్రేలే అవకాశంకూడా వున్నది. ఈ ప్రేలుడు యాదృచ్ఛికంగా జరగకపోవచ్చు కాబట్టి ఎత్తరమైన బాహ్య శక్తుల దాడిఫలితంగా యిది జరగవచ్చు" "బలవత్తరమైన బాహ్యశక్తుందాడి" అనడంలోగల అర్థం స్పష్టంగాలేదు, అయితే ప్రస్తుత ఈ స్థితినిబట్టిచూస్తే బాహ్య శక్తులదాడి ప్రసక్తియే లేకుండానే భారతీయ గ్రామాలు ప్రేలేటట్టున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ యితర వామపక్షాలూ, కర్షక, కార్మిక ఉద్యమాలూ, అన్నీ యీ విషయాన్ని గూర్చి ఎప్పటినుంచో హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికి అవిషయం దేశందృష్టికి వచ్చింది! వీరోచితమైన భూ ఆక్రమణ ఉద్యమాలూ, కూలీకోసం వ్యవసాయకార్మికుల పోరాటాలు, కౌలుదార్ల పోరాటాలు. బెంగాల్, కేరళ ప్రభుత్వాలు చేసిన ప్రగతిశీల భూసంస్కరణలు. అన్నీకలసి ఈ సమస్య తీవ్రతను తెలిపేందుకు దోహదం చేశాయి

ప్రధానమంత్రి యీ సమస్య తీవ్రతను గుర్తించారు. ఈ సమస్యపట్ల శ్రద్ధ కనబరచినవని, ముఖ్యమంత్రులందరినీ ఉత్తరాలద్వారా ఆదేశించారు నవంబరు కడపటివారంలో, జరిగిన ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్రధానమంత్రి పరిస్థితి ప్రాధాన్యతను అందరిదృష్టికి తెచ్చారు.

దానన్, జగజీవన్‌రాంలు ఈ సమస్యపట్ల తమ భయాందోళనలను వ్యక్తంచేస్తూ. దీన్ని పరిష్కరించాల్సిన ఆవశ్యకతను గూర్చి హెచ్చరించారు.

ఇంత ఆర్భాటాలు చేసిన, కడకు ముఖ్యమంత్రుల సమావేశం ద్వారా, ప్రగతిశీల సంస్కరణలేవీ జరగనపడలేదు.

ముఖ్యమంత్రులు కొందరు తమ స్వరాష్ట్రాలకు తిరిగి వెళ్ళాక, భూమి గరిష్టపరిమితి చట్టం అమలుజరుపడంలో చెయ్యవలసిందిచెప్పగా ఏమీలేనట్లే ప్రకటించారు. ఈ చట్టం అమలులో పెట్టడానికి కొద్ది భూమి మాత్రమే మిగిలివున్నదట! కౌలుదారీ సమస్యలంట్లు, బంజరుభూముల బంపకంవల్ల క్రద్ధవహిస్తామని చెప్పారు.

సమావేశపు సిఫార్సులు

సమావేశంయొక్క ముఖ్య సిఫార్సులివి.

1. కౌలుదార్లకు రక్షణ కల్పించేందుకు, చట్టబద్ధ చర్యలద్వారా కౌలుదారుకు - ప్రత్యక్షానుభవిక చర్య ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరచాలి. సంస్థలద్వారా అతనికి అప్పులందించి అవకాశం కలిగించాలి

భూమికి సంబంధించిన రికార్డు అన్నిటినీకూడా మార్పులు చేర్పులు చెయ్యాలి. కౌలుదార్లకు, ఉన

శ్రీ చంద్రరాజేశ్వరరావు

కౌలుదార్లకు సంబంధించిన సరికొత్త రికార్డులతయారు చేయాలి. ప్రణాళికల్లో వీరికి అత్యంత ప్రాధాన్యత కెటాయించాలి.

"అక్రమణ హక్కులేని కౌలుదార్లకు చట్టబద్ధ రక్షణలు కల్పించాలి వీరు భూస్వాముల చేతుల్లో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి "

అలాగే, భూస్వాములు తిరిగి భూములు స్వాధీనం చేసుకోకుండా మరికొన్ని నిబంధనలుపెట్టాలి అయితే పూర్తిగా నిషేధించడం జరగరాదు

భూస్వాములు, భూములున్న వాళ్ళని వెళ్ళగొట్టడానికి ఇందులో నందు ఉండనేవున్నది. 22 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో, తట్టాలుపట్టిన దుర్గతే పీటికీ పట్టుకుంది.

2 వ్యవసాయక రంగంలో పంథవించిన, కొత్త పరిణామాలు, అభివృద్ధి దృష్ట్యా, భూకమతాల పరిమితి నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, పరిస్థితుల్ని సమీక్షించి భూకమతాల పరిమితి నిర్ణయించేందుకు చర్య తీసుకోవాలి

పై వాక్యానికి అర్థం, కమతాల పరిమితి ఇంకా తగ్గించడమే అయితే, నేరుగా, స్పష్టంగా ఎందుకు చెప్పకూడదు? ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికారం చెలాయిస్తున్న వాళ్లంతా కూడా గొప్ప గొప్ప భూస్వాములు కనక ప్రగతిశీల సంస్కరణ లేవీకూడా అక్కడ సాధ్యం కాదు.

పంథవార మిల్లులు, డైరీ ఫారంలు, తోటలు తదితర పేర్లతో భూస్వాములు గరిష్ట పరిమితి చట్టం నుండి మినహాయింపులు పొంది ఉన్నారు. కాబట్టి కమతం అంటే స్పష్టమైన నిర్వచనమూ ఇవ్వలేదు. ఇలా లేనందునే, బూతులు పేర, కొడుకుల పేర ఆస్తి పంచడాన్ని భూస్వాములు చేపడుతున్నారు

చిత్రం: భూ సంస్కరణలకు అడ్డుగడులున్న. న్యాయసంబంధమైన అవరోధాల్నిగురించి ఏమంటే ఈ విషయాలలో పేర్కొనడమేజరగలేదు. రాజ్యాంగచట్టాన్ని ఆస్తి రక్షణకు వ్యతిరేకంగా, సవరించడం జరగరాదంటూ నుడిపించేస్తు తీర్పు ఇచ్చింది. దేనికి పరిష్కారమార్గం సూచించడం జరగలేదు

3 పై ఉదహరించినవన్నీ అమలు చేయడానికి కాల పరిమితి నిర్ణయించలేదు అయితే తక్షణమే అమీందారీలు, జాగీర్దారీలు రద్దు చేయడానికి చట్టాలు నిర్ణయం జరిగింది. ఎందుకంటే అమీందారీలూ జాగీర్దారులు బహుళ్యంగా పునరావిర్భవించకపోవడం.

4. భూ సంస్కరణలను రాష్ట్రాలు అమలుచేసే తీరును సమీక్షించేందుకు, ఒక కేంద్ర సంస్థాన్ని నిర్మించడానికి కూడా నిర్ణయం జరిగింది అయితే కమిటీలో ఉన్న సభ్యులను గురించిన వివరాలేవీలేవు బహుశా, అమ్యరయ దృక్పథంగల, వామపక్షీయులు కెవరికీ అందులో స్థానం లేకపోవచ్చు.

22 సంవత్సరాలు గడిచినా, దున్నేవాడికి భూమి అన్న కోర్కె నెరవేరలేదు వ్యవసాయం వెనకబడే వుంది.

అమీందారీలు, జాగీర్దారీలు రద్దుచేయబడ్డాయి. అయితే ఈ భూస్వాములు చేతుల్లో సాంతం సగిగా, ఇంకా 6 కోట్ల 40 లక్షల ఎకరాల భూమి మిగిలే వుంది. తద్వారా వాళ్ళు కౌలుదార్లను దోచుకుంటూనే వున్నారు.

రాష్ట్రాలలో పరిస్థితి

కౌలుదారీ చట్టాల స్థితి మరీ అధ్వాన్నంగావుంది. ఏ కొద్దిమంది కౌలుదార్లో. వారి భూములమీద అక్రమ హక్కు కలిగి వున్నారు. ఏదో నెనంతో అందరూ వెళ్ళగొట్ట బడ్డారు.

భూ కమతాల పరిమితిమీద చేసిన చట్టం పరిహాసాస్పదమైంది ఎందుకంటే, ఏ కొద్ది భూమో ఆవరంగావున్నట్టు ప్రకటించారు అదైనా. పేద రైతులకు, వ్యవసాయ కూలీలకు పంచడం జరగలేదు.

అమిత ప్రచారం పొందిన భూదాన, గ్రామదాన ఉద్యమాలూ నిష్ఫలమయ్యాయి.

గట్టి పోరాటాల పర్యవసానంగా పేదరైతులకు,

(మిగతా 3 వ పేజీలో)

సోషలిజం నిర్మాణానికి దీక్షతో పోరాడాలి

బుజిలాపురం యువజన శాఖ మహాసభలో విజ్ఞప్తి

రామన్నపేట, డిసెంబరు 28

నేటి యువకులంతా సుసంఘటిత శక్తితో ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజాన్ని నిర్మూలించి, అభివృద్ధి నిరోధక శక్తుల నోడించి, సోషలిస్టు సమాజ నిర్మాణానికి దృఢదీక్షతో పోరాడాలని రామన్నపేట తాలూకా బుజిలాపురం యువజన శాఖ మహాసభలో యువజన నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ మహాసభ ఈ నెల 20 తేదీన శ్రీ ఎం. భిక్షపతి అధ్యక్షతన జరిగింది.

శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. నర్సిరెడ్డి ఆహ్వానిక నివేదికను సమర్పించారు.

సమావేశంలో మోత్కూరు యువజనశాఖ కార్యనిర్వాహక సభ్యులు శ్రీ భాస్కరరావు, ఆరెగూడెంశాఖ కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. బిక్కారెడ్డి ఉపన్యసించారు.

నూతన కార్యవర్గం

శాఖ అధ్యక్షులుగా శ్రీ ఎం. నర్సిరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ కె శంభయ్య. కార్యదర్శిగా శ్రీ ఎ. సత్తయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎం. శివారెడ్డి, మరో 5 గురు కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఆజాద్ నగర్‌లో ఆహార సదుపాయాలు

ఆజాద్‌నగర్, డిసెంబరు 27

ప్లీనరీ సమావేశానికి హాజరైన దాదాపు 20 000 మంది కాంగ్రెసు కార్యకర్తలకు, ప్రతినిధులకు రెండుపూటలా పేడి పాలు తీపి పదార్థాలు సరఫరా చేశారు. మూడు పూటలు మామూలు భోజనం, అల్పాహారాలకు అదనంగా ఈ పాలు, తీపి పదార్థాలు ఇచ్చారు.

అహ్మదాబాద్ సమావేశం, బొంబాయి సమావేశం రెండికీ హాజరైన కొందరు దక్షిణ భారత సభ్యులు, అహ్మదాబాద్‌లో సరఫరా చేసిన ఆహారంకంటే బొంబాయి సమావేశాల్లోని ఆహారమేవో రెట్లు మెరుగ్గా ఉందన్నారు.

ఏయే ప్రాంతాల సభ్యులకు ఆయా ఆహారాలు ఏర్పాటుచేశారు. అక్కడ ఒకే సమయంలో 10,000 మంది భోజనంచేసే సదుపాయం ఏర్పాటు చేశారు.

రెండు సమావేశాలకు హాజరైన కేరళ, తమిళనాడు రాష్ట్రాల సభ్యులు కొందరు ఆజాద్‌నగర్‌లో వారికి వడ్డించిన కూరలు చాలా రుచిగా వున్నాయని సంతృప్తి ప్రకటించారు.

"ఇంటర్నల్ అసెస్‌మెంటు" పరీక్షా విధానానికి వ్యతిరేకత

ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులలో ఆలజడి

విశాఖపట్నం, డిసెంబరు 27

'ఇంటర్నల్ అసెస్‌మెంటు' పేరుతో పరీక్షా విధానంలో ప్రవేశపెట్టవలచిన నూతన పద్ధతిని, యూనివర్శిటీలో విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు, తదితర విద్యార్థులు తీవ్రంగా ప్రతిఘటించిన దృష్ట్యా, ఈ సంవత్సరానికి వాయిదా వేసినప్పటికీ వచ్చే సంవత్సరం నుండి ఈ విధానాన్ని యూనివర్శిటీ కళాశాలలలోనేగాక, ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలన్నింటా ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలియవస్తున్నది.

ఈ కొత్తపద్ధతి ప్రకారం ప్రతిపేపరు లోనూ 25 మార్కులు, ఆ పేపరుకు సంబంధించిన సబ్జెక్టులు చదివే అధ్యాపకుని చేతిలో వుంటాయి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కొత్త పద్ధతిని ప్రవేశపెడితే విద్యార్థులు లెక్చరర్ల దయా దాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తుందని విద్యార్థి నాయకులు వాదిస్తున్నారు.

ఈ పద్ధతిని ప్రమాణాత్మకంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల్లో ప్రవేశ పెట్టారని అధికారులు అభిప్రాయపడ్డారు. కాని విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించటంతో ప్రస్తుతానికి వాయిదా వేశారు.

ఈ పద్ధతి భారతదేశానికి కొత్త ఏమీ కాదనే అంశాన్ని, ఈ పద్ధతిని కొన్ని ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టి ఆచరణ యోగ్యంకాదని రద్దు చేసిన విషయాన్ని గమనించవలసివుంది.

ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ 60 కి మించి మార్కులు వేసిన సందర్భాలలో, ఇంటర్నల్ ఎగ్జామినర్లు కడతో కొంతమంది విద్యార్థులకు అదే పేపర్లకు 40 మార్కులలోపు ఇవ్వటం జరిగింది. ఈ అక్రమాన్ని విద్యార్థులు తీవ్రంగా నిరసించిన అనంతరం రెండు బ్యాల్యూవర్లలో తేడా 15 కు మించిన సందర్భాలలో పేపరును మూడవ ఎగ్జామినర్ చేత వ్యాల్యూచేయించాలని నిర్ణయించబడింది.

ప్రస్తుతం జరుగుతున్న ఈ అన్యాయాలను,అక్రమాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ప్రతిపేపరులోనూ 25 మార్కులు. అయా అధ్యాపకుల దయాదాక్షిణ్యాలపై వదలివేసేందుకు విద్యార్థులు అంగీకరించటంలేదు.

అసక్తికరయుక్తమైన విషయమేమిటంటే, ఈ పద్ధతిని విద్యార్థులే కాక విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్లు, అధ్యాపకులు సైతం వ్యతిరేకించటం: తమను మరింతగా కూనిసలు చేసే దృష్టితో విద్యార్థులు ఈ విధానాన్ని ప్రతిఘటిస్తున్నారు. కొంతమంది ప్రొఫెసర్లు ఈ విధానంవల్ల, తమ గుత్త పెత్తనానికి దెబ్బతగిలి యీ పెత్తనతత్వ వికేంద్రీకరింపబడగలదని భావించి వ్యతిరేకిస్తున్నారు. మరికొంతమంది లక్చరర్లు, ఈ పద్ధతివల్ల తమకు, ప్రొఫెసర్లకు తగాదాలు వస్తాయేమోననే భయంతో సైతం వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థుల సహజాతనత్వాలు, గేటుబాయిగా గాక, ఇతరేతర విషయాలను పరిశీలనలోనికితీసుకొని మార్కులు ఇవ్వబడుతున్నాయనే వాస్తవాన్ని ఈ సందర్భంగా ఎలుగెత్తి ప్రొఫెసర్లుసైతం అంగీకరించడం గమనార్హమేగాక హర్షణీయమైన అంశం

మొత్తంమీద వచ్చే ఏడాదినుండి ఈ పద్ధతిని ప్రవేశపెట్టి, విద్యార్థులు తమ తమ విద్యాలయాల్లోని అధ్యాపకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితిని కల్పించి, తద్వారా విద్యార్థిఅభీష్టాలను అణచివేయాలని విశ్వవిద్యాలయ అధికారులు పట్టుదలతో ఉన్నట్లు తెలియవస్తున్నది.

అస్సాంలో కౌలుదార్లకు రక్షణ

గౌహతి, డిసెంబరు 26

ప్రజలదరికి శాసనసభ సమావేశమైనప్పుడు కౌలుదార్లకు ప్రత్యక్ష కౌలుదారీ హక్కు ఇచ్చేందుకు అస్సాం ప్రభుత్వం ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించదలచినట్టు అధికారయుతమైన వార్త అందింది

నిజమైన వ్యవసాయదారులకు లాభించేటట్లు భూ సంస్కరణల విధానాన్ని అమలు చేయడానికి కావలసిన చర్యలన్నిటినీ ప్రభుత్వం తీసుకోబోతున్నది

ప్రభుత్వం త్వరలో మిగులు భూమి సంతతిని భూమిలేని వ్యవసాయదార్లకు పంచుతుంది. భూకమతాల పరిమితి, 150 'బిఘా'లనుంచి, 100 బిఘాలకుగాని, లేదా అంతకు తక్కువగాని తగ్గించాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నది అయితే దీని విషయం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

కత్తిరింపులు

కేరళ ప్రభుత్వం సాధించిన విజయాలు

నవంబరు 1 వ తేదీ మినిఫ్రంటు అధికారం స్వీకరించింది. తాను సంబ్రాదిపాదు అధికారాన్ని సాగిన బక్కపంథుడు కొనసాగించేపని నూతన ప్రభుత్వానిది. అయితే మార్క్సిస్టులు దీన్ని తీవ్రంగా ఖండిస్తూ కొత్త మంత్రివర్గం విశ్వాసఘాతకమైనదని ఆరోపించారు. నూతన ప్రభుత్వానికి వ్యాతిమెజారిటీ వున్నదీ లేనిదీ జనవరి 9 న శాసనసభ సమావేశమైనపుడే తేలగల దన్నారు. ఇట్లా మార్క్సిస్టులు మిని ఫ్రంటుమీద దాడి ప్రారంభించినప్పుడే మిని ఫ్రంటు ప్రజాదరణ పొందగల అర్థనెన్నులు జారీ చేయసాగింది. కొరి మున్సిపాలిటీలోను తాలుపాలించిన కార్యక్రమాల జాబితా నొకదానిని పత్రికా సమావేశం కల్పనద్వారా ప్రకటించింది.

నిన్నటం టోకు వ్యాపారాన్ని, ప్రయివేటు వ్యాపారస్థులనుండి తీసుకొని భారత ఆహార సంస్థకు అప్పగించింది రేషనింగ్ ప్రవేశపెట్టినప్పటినుంచి ఆహార ధాన్యాల సరఫరా, 300 మంది టోకు వ్యాపారస్థుల చేతుల్లోనూ, 1200 మంది చిల్లర వ్యాపారస్థుల చేతుల్లోనూ వున్నది. ప్రయివేటు వ్యాపారస్థుల లాభదృష్టి ఇష్టారాజ్యం చేసింది ఇప్పుడు టోకు వ్యాపారం తీసుకోబడింది చీకటి వ్యాపారస్థులను అదుపులో పెట్టేందుకు జిల్లాలలో వున్న చెక్ పోస్టులు ఎత్తివేయబడ్డాయి.

భూస్వాములనుంచి ధాన్య సేకరణకు మూడూ కాలంలో మళ్ళీ చెక్ పోస్టులు స్థాపించబడతాయి. వ్యవసాయ దార్లకు, కౌలుదార్లకు బుణాలు ఇచ్చే విషయంలో జాప్యం నివారణకోరకు అర్థనెన్నుల ద్వారా రక్షణ కల్పించబడింది. రబ్బరు తోటల్లో పని చేస్తున్న పంచమాని పేదకుటుంబాలకు స్వంత హక్కు కల్పించబడింది.

కొంతప్రాంతాల్లో వున్న ఒకటిన్నర లక్షమంది వ్యవసాయదారులకు సొంత హక్కు ఇచ్చేందుకు రెవిన్యూ యంత్రాంగాన్నికి ఉత్తేజితమైనది.

బంకమ ఘాయిల పంపకం ప్రారంభించబడుతున్నది. సగటాగా, హరిజన వ్యవసాయ కార్మికులను కేటాయించారు, చురిల్-కిరికోడ్ ప్రాజెక్టు ప్రాంతంలో, ఏడుపందల కుటుంబాలకు ఎకరావానం కల్పించబడుతున్నది. పూనంగ్రామాల్లో బిల్లు అమలు చేయబడి రెవిన్యూశాఖ ఆదేశాలు. పెద్ద భూస్వాములు అన్యాయంగా ఆక్రమించుకున్న దక్షిణ కేరళ విశ్వవిద్యాలయ సిండికేటు రద్దుచేయబడి; విద్యార్థులకు సైతం ప్రాతినిధ్యంగల కొత్త సెనేట్ ఎన్నికలు జరుగుతున్నది

(రిలీజ్ డిసెంబరు 21 నుండి)

ప్రశ్నలు

ఓటర్ల జాబితాల సవరణలు: ప్రభుత్వలోపభూయిష్ట విధానం

మహాశయా!

నామన్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాల సవరణల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశానుసారం ఉపాధ్యాయులు యింటింటా తిరిగి ముగించారు

ఎనుం తడబడంలో యిళ్ళవద్ద లేనివారి వివరాలు యితరులిచ్చిన పోట్లాపై ఆధారపడ్డాయి. ఉపాధ్యాయులపై పి ఎల్. డబ్లులను సూపర్‌వైజర్‌లుగా నియమించారు. వీరిమధ్యనూ గ్రామ పంచాయితీ సర్పంచులు అభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించడం కష్టం. తామే తిరిగి సర్పంచ్‌లుగా ఎన్నికగావాలనే దృష్టితో ఈ జాబితాల కార్యక్రమం కొనసాగింది.

ఈ జాబితా ప్రారంభమయి డిసెంబరు 7వ తేదీకి ఎంక్వైరీ రిజిస్ట్రేషన్ ఆఫీసు (ఆర్ డి ఓ)కు చేరుతాయని, 8వ తేదీనుండి 15 వ తేదీ వరకు ఆ జాబితాలను ఆక్షేపణల నిమిత్తం తిప్పట ప్రకటిస్తానే విషయం సామాన్య ఓటర్లకు తెలియదు తెలుసుకొనే అవకాశాలు ప్రభుత్వం కల్పించేయ లేదు. తెలుసుకొన్నా ఆర్. డి. ఓ ఆఫీసులకు వచ్చి ఆక్షేపణలు తెలియజేయడం అతివ్యయప్రయాసంతో కూడిన విషయం. ఏ గ్రామ వ్రాత ప్రతులు ఆ యా గ్రామాలందు ఆక్షేపణల నిమిత్తం ప్రకటించే అవకాశాలు కల్పించ లేదు.

కనుక 1970 జనవరి 1 వ తేదీన ప్రకటించబోయే ఓటర్ల జాబితాలను గ్రామ పంచాయితీలు, గ్రామాధికార్లకు పంపి, వెంటనే 'టాం, టాం' (దండోరా) ద్వారా ప్రజలకు తెలియపరచాలని, 6, 7, 8 నమూనా ఫారాలను ఉచితంగా సప్లయి చేయాలని, ప్లాంపునే ఇతరవారానే విషయాన్ని సవరించి, అర్థరూపాయిని ప్రెజరీలో చెల్లించే అవకాశం కల్పించాలని, అందుకు కావలసిన తగినంత ఫారాలను ఉచితంగా విరివిగా సప్లయి చేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
మంచాల నరసింహారావు, కార్యదర్శి
తెనాలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘం.

నాకు న్యాయం చేకూర్చండి

మహాశయా!

పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలు తాలూకా యర్రగుంటపల్లి గ్రామంలో గవర్నమెంటు గయాళ సర్వే నెం 491 లో సుమారు 2.50 సెంట్ల భూమిని 7.8 సంవత్సరాల నుండి నేనూ, నా భర్త శ్రీ దొంకిన వెంకటరత్నం పరి సాగుచేసుకొని జీవించుచున్నాము.

1967 లో నా భర్త అకస్మాత్తుగా తనిపోయిన అవకాశాన్ని పురస్కరించుకొని, పొలం దున్ని సహాయం చేస్తానని పేరుతో ప్రవేశించి, తద్యాదర్శన్యంగా ఆ భూమిని ఆక్రమించుకొనాలని కాజేయాలనే దురుద్దేశంతో 10 ఎకరాల పట్టా భూమి కలిగిన గుళ్ళపల్లి పుల్లయ్య యత్నిస్తున్నాడు.

గ్రామ కరణంగారిని ఆశ్రయించి, సా

అధికభాగం దిగుమతి వ్యాపారం ప్రభుత్వ రంగానికి దఖలు

చట్టా వ్యాపారంపై నిషేధం : జనసంఘ్ అధ్యక్షులుగా తిరిగి శ్రీ వాజ్‌పాయ్

విషయ నిర్ణాయకసభ ఆమోదం

అహ్మద్ నగర్, డిసెంబరు 28

అధిక భాగం దిగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వరంగానికే దఖలుపరచాలనే సవరణతో కాంగ్రెసుపార్టీ విషయ నిర్ణాయక సభ నేడిక్కడ ఆర్థిక విధాన తీర్మానాన్ని ఆమోదించింది.

చట్టా వ్యాపారాన్ని నిషేధించాలనే సవరణను కూడ విషయ నిర్ణాయక సభ ఆమోదించింది.

ఆర్థిక తీర్మానంపై జరిగిన వర్చకు హోం మంత్రి శ్రీ చవన్ సమాధానమిస్తూ సోషలిస్టు లక్ష్యాల సాధనలో ఆస్తి హక్కు అడ్డుగా వుంటే దానిని తొలగించేందుకు కాంగ్రెసు వ్యతిరేకం కాదని అన్నారు.

బిల్లును ప్రతిపాదించిన చవన్ తీర్మానానికి ప్రవేశపెట్టిన సవరణలను ఆమోదించారు.

తీర్మానంలో సూచించిన ప్రకారం ముడి పదార్థాలేకాక, దిగుమతి వ్యాపారంలో అధిక భాగాన్ని త్వరితంగా ప్రభుత్వం చేపట్టాలని తీర్మానానికి ప్రతిపాదించిన సవరణలో కోరారు. ఈ సవరణను విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ ప్రతిపాదించారు.

ఎగుమతి వ్యాపారంలో ప్రభుత్వ రంగం ప్రధాన పాత్రను కాక ప్రగతిశీలమైనదిగా వుండాలనే తాను చేసిన మరొక సవరణను ఆమోదించవలసిందిగా శ్రీ భగత్ కోరలేదు.

చట్టా వ్యాపారంపై నిషేధం విధించాలని శ్రీ మోహన్ ధారియా చేసిన సవరణను కార్యవర్గం తరఫున శ్రీ చవన్ అంగీకరించారు.

ఈ తీర్మానంపై జరిగిన 9 గంటల చర్చ అనంతరం శ్రీ చవన్ సమాధాన మిచ్చిన తరువాత ఆర్థిక తీర్మానాన్ని సభ ఆమోదించింది.

చవన్ సమాధానం

చర్చకు హోంమంత్రి శ్రీ వై. బి. చవన్ సమాధాన మిస్తూ సోషలిజం లక్ష్యాన్ని సాధించేందుకు రాజ్యాంగం గ్యారంటీ చేసిన ఆస్తి హక్కు అడ్డువస్తే, ఆ హక్కును తొలగించే విషయం పరిశీలించవలసి వుంటుందని అన్నారు. పెద్దఎత్తున భూములపై హక్కు ఆస్తిపై [illegible] చవన్ పేర్కొన్నారు. పార్టీగా మనం ఆస్తి హక్కుకు వ్యతిరేకంకాదు. ప్రైవేట్ ఆస్తులపై వ్యతిరేకంగా మనం పోరాడి, మధ్యతరగతి ప్రజలు స్వయార్జితపై వర్గాలకు ఖనంత్రుపులం కావలసి వస్తుంది.

అయితే సోషలిస్టు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వానికి, సమాజానికి, పార్లమెంటుకు ప్రాథమిక ఆస్తి హక్కు అడ్డంకిగావుంటే దానిని తొలగించుటకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని అయన స్పష్టంచేశారు.

ఈ సమస్యను పార్టీ పరిశీలించి, నేటి వాంఛనీయం, ఏది అవాంఛనీయమో నిర్ణయించాలి. దేశరాజకీయ జీవితంలో ప్రైవేట్ ఆస్తుల హక్కు సమస్య తీవ్రమైన దుష్ప్రభావంగా వున్నది. పార్లమెంటుపాత్ర దీనిని తీవ్రంగా పరిశీలిస్తుందని హోంమంత్రి అన్నారు.

శ్రీ మోహన్‌ధారియా, శ్రీ కృష్ణదాస్ ప్రవేశపెట్టిన సవరణల వెనుకవున్న తత్వాన్ని అర్థంచేసుకుని ఆలోచిస్తున్నానని శ్రీ చవన్ పేర్కొన్నారు.

ప్రైవేట్ ఆస్తికి రాజ్యాంగం గ్యారంటీ చేసిన ప్రాథమిక హక్కును తొలగించేందుకు ప్రభుత్వం అలోచిస్తుందని, సామాజిక లక్ష్యాన్ని చేరుకునేందుకు వాస్తవంగా అవి అడ్డంకిగా తయారయితే మన వైఖరిని మార్చుకుంటాం అని అన్నారు

ప్రైవేట్ ఆస్తి హక్కు ప్రాథమికహక్కుగా ఏ దేశంలో రాజ్యాంగం కూడా గుర్తించలేదు. అయితే దురదృష్టవశాత్తూ, అదృష్ట వశాత్తూ భారతదేశంలో ఆ హక్కును అంగీకరించాం.

ప్రజా ప్రయోజనాలకు ప్రాథమిక హక్కులతో సంపూర్ణత వస్తే ప్రజా ప్రయోజనాలకు అనుగుణ్యంగా ప్రాథమిక హక్కులను మార్చాలనే హోంశాఖ సుప్రీంకోర్టు నిర్ణయంలో ప్రోత్సహక మవుతుందని అన్నారు

ప్రాథమిక హక్కులను సవరించేందుకు పార్లమెంటుకు అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. సుప్రీంకోర్టు అటువంటి తీర్పు ఇచ్చిన తరువాత తీర్మానంలో పొందుపరచిన సవరణను ఆమోదించి లాభం లేదని అన్నారు.

ఇది గోడ్డి రాని, సమస్య కాని అయితే అటువంటి సవరణను నేను ఆమోదించే వాడిని. తీర్మానం, సిద్ధాంతాలకు అతీతం కాదు. అది స్పష్టమైనకార్యాచరణను చిస్తుంది.

శ్రీధారియా సవరణను ఆమోదించినట్లైతే ఎందుకు ఆ సవరణను ఆమోదించలేదో నన్ను ప్రశ్నిస్తారు. పార్లమెంటులోనుగాని బయట పట్టణ అభివృద్ధి, నిర్మాణాన్ని, ఎకానామీని, ఎకానామీని తెలుసుకుందాం. దాంచరుడి మరం విస్తరించాలి చేయవద్దు అని శ్రీ చవన్ పేర్కొన్నారు.

శ్రీ భగత్ మా అభిప్రాయ ప్రవేశపెట్టిన కొన్ని చిన్న సవరణలు చవన్ అంగీకారాన్ని తెలియజేశారు.

వ్యవసాయ భూములకు విమ్యవ్వు క్తి. నీటిని యివ్వాలనే రణధీర్‌సింగ్ సూచనను తాను ఆమోదిస్తానని శ్రీ చవన్ తెలియజేశారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చి యీ రంగంలో చాల సాధించవలసి జరిగింది. సూత్రప్రాయంగా అనేక విషయాలను అంగీకరించాం. అయితే వాటినన్నింటిని తీర్మానంలో పొందుపరచలేదు

నావల్ కిషోర్‌సింగ్ సవరణకు సమాధానమిస్తూ గ్రామీణ, భారీ పరిశ్రమలు దాదాపు ఏమీచేస్తున్నాయని. వాటి ప్రాముఖ్యతను తీర్మానంలో వివరించవలసిన పనిలేదని అన్నారు.

ప్రాంతీయ అసమానతలు తొలగించేందుకు ప్రత్యేక సంస్థ ఏర్పరిస్తుంది. అందువలన ఈ సమస్యను తీర్మానంలో ప్రవేశపెట్టవలసిన పనిలేదు అటువంటి విషయాలన్నింటిని తీర్మానంలో చేర్చితే తీర్మానం మరొక ఎజండాగా తయారవుతుందని శ్రీ చవన్ అన్నారు.

శ్రీ చవన్ సమాధానం తరువాత సభ్యులు ప్రవేశపెట్టిన అనేక సవరణలను ఉపసంహరించుకుని, ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు.

వి. బి. రాజు సూచన

1972 నాటికి కాంగ్రెస్ అధ్యక్షులుగలవారు ఎప్పుడు నియోగులుగా వుండిన గ్యారంటీ చేయాలి కాలపరిమితి గల కార్యక్రమాన్ని రూపొందించాలని చర్చలో పాల్గొంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ వి. వి. రాజు సూచించారు.

ఆర్థిక తీర్మానంపై యీ రోజు జరిగిన చర్చను శ్రీ రాజు ప్రారంభిస్తూ నిర్దిష్టహామీలు గల నోటిఫికేషన్ డాక్యుమెంటుగా ఆర్థిక తీర్మానం వుండాలంటూ [illegible] సవరణను ప్రతిపాదించారు. గతంలో ఎన్నికలు చేపట్టినప్పుడు అదేరూపంలో తీర్మానంవున్నదని, కొత్తగా ఏమిలేదన అయన అన్నారు.

వి. వి. రాజు సూచించిన ఏడు అంశాలు.

1. ఎర్రిశమరలోను, యితరచోట్ల కాని రు. 150 కన్న తక్కువగా వేతనం యివ్వరాదు.

2. వ్యక్తిగత ఆదాయం రు. 3000 మించరాదు.

3. వ్యక్తులకు ఎటువంటి ప్రత్యేక సదుపాయాలను కలిగించరాదు.

4. భూమి నుండి కౌలుదారులను ఎవరిని తొలగించరాదు.

5. భూపరిమితి చట్టానికి మి ని వ్యాఖ్యలను మూసి వేయరాదు.

6. నిరుపయోగంగా ఎడిపున్న యంత్రాల శక్తిని తగ్గించాలి.

7. సాంకేతిక అభివృద్ధి ప్రణాళిక హామీ యివ్వాలి.

తరువాత కొంచా లక్ష్మణ్ మాట్లాడుతూ సమావేశం ఆమోదించిన విధానాలను అమలు పరచేందుకు కేంద్ర, రాష్ట్రాలయితే అవసరమయిన యంత్రాంగాన్ని రూపొందించాలని అన్నారు.

సోషలిస్టు కార్యక్రమాలను అమలు పరిచేందుకు ఆంధ్రలో పరిస్థితులు అనుకూలంగాలేవని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

తెలంగాణా సమస్యను త్వరితంగా పరిష్కరించవలసినదే అప్రాంత ప్రజలు నిమిత్తం చేసేందుకు తయారుగా వుండరని అన్నారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధిగాను, రాష్ట్రీయంగాను వెనుకబడిన్నదని అన్నారు.

తెలంగాణా సమస్యను పరిష్కరించటంలో నాయకత్వం విఫలమయితే కాంగ్రెసులో తాను పుండకపోవచ్చునని సూచన ప్రాయముగా శ్రీ లక్ష్మణ్ తెలియజేశారు.

ఫ్యూడల్ శక్తులు బలంగావున్న ఆంధ్ర ప్రదేశ్‌లో సోషలిస్టు విధానాలను చిత్తశుద్ధితో అమలు పరచడంపై తనకు అనుమానంగా వున్నదని అన్నారు. చిన్న కారణాలపై ముఖ్య మంత్రి తెలంగాణా నాయకులను అవమానపరచడాన్ని శ్రీ లక్ష్మణ్ విమర్శించారు.

తీర్మానంలో పేర్కొన్న కార్యక్రమాలన్నింటిని మొదటి అమలుజరపాలని శ్రీమతి సావిత్రి గణం (యు. పి.) కోరారు.

చంద్రశేఖర్ ప్రసంగం

పెట్టుబడిదారులు తమ హృదయాలను మార్చుకోవాలని భావిస్తే అది చక్కనైన మార్గమవుతుందని అన్నారు. ఏకోత్యాగాంది తన 30 సంవత్సరాల ప్రయత్నాలలో అలా సాధించలేకపోయానని అన్నారు

నాంధేడ్ విషయాన్ని ప్రస్తావించిన దుస్సంఘటనంది నష్టాలు అర్థంతరం చెప్పటంతో తాను అన్న విషయాన్ని శ్రీ చంద్రశేఖర్ వివరించారు.

దేశంలో గుప్త సైన్యదారి విధానాలను, హింసను తొలగించేందుకు కాంగ్రెసు పోరాడుతుందని అన్నారు.

ఇది విజయకాదు అని కొందరు ఎ. ఐ. సి. సి. సభ్యులు అన్నారు.

బొంబాయికి చెందిన ఒక ప్రముఖ పత్రికలో ప్రచురించినవార్త ఆధారంగా మాట్లాడుతున్నానని శ్రీ ఖన్నా అన్నారు.

శ్రీ యాదవ్ జవాబు

కమ్యూనిస్టుపార్టీతో పొత్తు పెట్టుకోవాలని నేనుకుపన్నలేదు. నా ఉపన్యాసాన్ని పెట్టబడినదాన్ని ప్రతికలు వక్రీకరించాయి అని శ్రీ యాదవ్ సమాధానం చెప్పారు.

పన్నిఅభివృద్ధి నిరోధకులు. కమ్యూనిస్టులకు కాంగ్రెస్ దూరంగా వుండాలని శ్రీ యాదవ్ అన్నారు.

శ్రీ అహ్మద్ బక్స్‌సింధి (రాజస్థాన్) మాట్లాడుతూ ముస్లింలలో జాతీయభావం లేదని మెజారిటీ వర్గాలపైనగాని, ముస్లింల జనసంఘ్ పైనగాని నిరంతరంగా దాడి చేస్తున్నదని, అటువంటి వాళ్ళలో సంకీర్ణతను పొత్తు పెట్టుకుంటున్నదని అన్నారు.

దేశమంతటా సంకీర్ణత, ఇండికేట్ వున్నారని శ్రీ రాజేంద్ర జైన్ (మధ్యప్రదేశ్) అనగానే సభలో నవ్వులు పరివరం అయలు చేరింది. ఇద్దరు అధ్యంతరం తెలిపిన తరువాత జైన్ తాను వాడిన పదజాలాన్ని ఉపసంహరించుకున్నారు.

తరువాత తీర్మానం ఆమోదింపబడింది.

రాజకీయ తీర్మానం

[1 వ పేజీ తరువాయి]

వ్యవహరించాలా అని అడిగారు.

ఇది విజయకాదు అని కొందరు ఎ. ఐ. సి. సి. సభ్యులు అన్నారు.

బొంబాయికి చెందిన ఒక ప్రముఖ పత్రికలో ప్రచురించినవార్త ఆధారంగా మాట్లాడుతున్నానని శ్రీ ఖన్నా అన్నారు.

శ్రీ యాదవ్ జవాబు

కమ్యూనిస్టుపార్టీతో పొత్తు పెట్టుకోవాలని నేనుకుపన్నలేదు. నా ఉపన్యాసాన్ని పెట్టబడినదాన్ని ప్రతికలు వక్రీకరించాయి అని శ్రీ యాదవ్ సమాధానం చెప్పారు.

పన్నిఅభివృద్ధి నిరోధకులు. కమ్యూనిస్టులకు కాంగ్రెస్ దూరంగా వుండాలని శ్రీ యాదవ్ అన్నారు.

శ్రీ అహ్మద్ బక్స్‌సింధి (రాజస్థాన్) మాట్లాడుతూ ముస్లింలలో జాతీయభావం లేదని మెజారిటీ వర్గాలపైనగాని, ముస్లింల జనసంఘ్ పైనగాని నిరంతరంగా దాడి చేస్తున్నదని, అటువంటి వాళ్ళలో సంకీర్ణతను పొత్తు పెట్టుకుంటున్నదని అన్నారు.

దేశమంతటా సంకీర్ణత, ఇండికేట్ వున్నారని శ్రీ రాజేంద్ర జైన్ (మధ్యప్రదేశ్) అనగానే సభలో నవ్వులు పరివరం అయలు చేరింది. ఇద్దరు అధ్యంతరం తెలిపిన తరువాత జైన్ తాను వాడిన పదజాలాన్ని ఉపసంహరించుకున్నారు.

తరువాత తీర్మానం ఆమోదింపబడింది.

జనసంఘ్ ఊపిరిగింపు

బాలుక్యనగర్. (పాటా). డిసెంబరు 28

భారత జనసంఘం మహాసభలు ముగిసిన సందర్భంగా ఈరోజు పెద్ద బహిరంగ సభ జరిగింది.

ఈసభలో దాదాపు లక్షమంది పాల్గొన్నట్లు యు. యన్. ఐ. విలేకరి తెలియజేస్తున్నారు. పార్టీ జండాలు పున్న మోటారు సైకిళ్ళు రెండు వందలతో ముందు పోతుండగా శ్రీ వాజ్‌పాయ్ తీసుకొనుండి ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

విశేషమేమంటే రెండు ఎద్దులను గూడ ఊరేగించడం. ఒక వ్యక్తి ఆ ఎద్దులను తోలుతున్నట్లు నటించాడు. కాంగ్రెసులో 'ఇండికేట్, సిండికేట్‌లకు యీ ఎద్దులు చిహ్నమని. తాము వాటిని తరిమివేస్తున్నామని ఒక పార్టి ప్రతినిధి చెప్పారు.

అధికారంలోవున్న కాంగ్రెసు పక్షానికి చిహ్నంగా ఒక ఎద్దుపై నిల్చుగుర్తును కప్పారు.

అక్కడలోని ఆనాలోయిలో ఈ నెల 27 న 9 మంది వాలంటీర్లు సుమారు 250 000 న్యాయగుల విలువగల నల్లమందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

క్రికెట్ టెస్టు

[1వ పేజీ తరువాయి]

లలో చేశారు, భారత జట్టు తన మొదటి వంద పరుగులను 140 నిమిషాలలో చేసింది.

వాడేకర్, విశ్వనాథ్‌లు అవుటవ్వటంతో రంగంలోకి వచ్చిన ఇంజినీర్, సలీం ఎలాంటి స్థిరత్వం లేకుండా చెంట చెంటనే అవుటవ్వటంతో భారత్ ఓటమి తప్పదని తోచింది. తర్వాత వచ్చిన అమరనాథ్‌గూడా వెంటనే అవుటయ్యారు. లంచ్ విరామ సమయానికి భారత జట్టు 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది.

వాడేకర్

లంచ్ తర్వాత వెంకట్రాఘవన్ మూడో బౌలింగులో అవుటయ్యాడు. తర్వాత వచ్చిన ప్రసన్న అదే బౌలర్ బౌలింగులో అవుటయ్యారు. ఆ తర్వాత సోల్కర్ అవుటవ్వటంతో భారత్ ఇన్నింగ్స్ పరిపూర్తియింది

మాలెట్ 5 వికెట్లు, మెకంజీ 3 వికెట్లు, మైనే 2 వికెట్లు తీసుకున్నారు.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్	258
ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్	153
భారత్ మొదటి ఇన్నింగ్స్	168
భారత్ రెండవ ఇన్నింగ్స్	
చౌహాన్	1
మంకడ్	10
వాడేకర్	50
విశ్వనాథ్	51
ఇంజినీర్	3
పటౌడీ	4
సోల్కర్	12
అమర్‌నాథ్	8
వెంకట్రాఘవన్	13
ప్రసన్న	5
బేడీ (నాటౌట్)	0
ఎక్స్‌ట్రాస్	9
మొత్తం	171

వికెట్ల పతనం : 1-3, 2-12, 3-114, 4-119, 5-135, 6-142, 7-144, 8-151, 9-161.

మతవాద, మితవాద శక్తులు మిత్రుడు సిండికేట్

కాంగ్రెసు రాజకీయ తీర్మానంలో విమర్శ

అహ్మద్‌నగర్, డిసెంబరు 27

ప్రతిపక్ష కాంగ్రెస్ "మితవాద, మతవాద శక్తుల మిత్రుడు" తప్ప వేరుకాదని కాంగ్రెస్ కార్యవర్గం నేడు తుది రూపమిచ్చిన రాజకీయ తీర్మానంలో పేర్కొన్నది.

సోషలిజం గురించి కబుర్లు చెబుతున్నప్పటికీ, జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో ఎన్నికల పొత్తుకు ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆ తీర్మానం వెల్లడించింది.

"మతవాదం, పాత భావన రూపంలోనున్న మితవాద అభివృద్ధి నిరోధకులను తుడిచివేయాలని తీవ్రవాదుల నుండి హింసాయుత, అరాచక దర్యాలను మనం నిరోధించ వలసి వున్నదని దేశంలోని పరిస్థితి డిమాండ్ చేస్తున్నది. తమ ప్రయత్నాలలో ఈ రెండింటిలో దేనిని తుడిచిపెట్టలేకపోయినా సమైక్యత, ప్రజాస్వామిక వ్యవస్థ నాశనమవుతుంది" అని ఆ తీర్మానంలో ఉంది.

పరిదాబాద్‌లో కాంగ్రెస్ సభల నాటి నుండి జరిగిన సంఘటనలను వివరంగా పేర్కొంటూ, జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం ప్రతిపక్షం, అతివాద పర్యాలు అమలు జరుగకుండా పార్టీ మాజీ నాయకత్వం తన ఆధిపత్యాన్ని ఉపయోగించుకున్నదని విమర్శించింది. ముఖ్యమైన జాతీయ సమస్యలపై పరిదాబాద్ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు (నిజలింగప్ప) ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బహిరంగంగా విన్న వైఖరులను తీసుకోవడంతో ఈ సంఘర్షణ బహిరంగమైంది.

కాంగ్రెసు అధ్యక్షుడు ప్రైవేటు గుత్త వ్యాపారులను పొగడుతూ, ప్రభుత్వరంగాన్ని ఖండిస్తూ పరిదాబాద్ అధ్యక్షోపన్యాసం గావించడంతో రెండవ ఇందిరాకాంగ్రెస్ ఏర్పడడం అనివార్యమైందని అని తీర్మానం పేర్కొంటోంది.

శ్రీ నిజలింగప్ప అయన మిత్రులు ప్రధాన మంత్రిని పదవీచ్యుతి గావించాలని ప్రయత్నించి, నిబంధనావళికి విరుద్ధమైన చర్యలకు ఒడిగట్టారని విమర్శించారు.

కేంద్ర పార్లమెంటరీపార్టీ చీలికను, పార్టీలో ప్రజాస్వామ్యం నాశనం కావడానికి సిండికేట్‌గా గుర్తించండి వర్గం దాష్ట్యం రాలని పేర్కొన్నది. విధానాలు కార్యక్రమాలు ఆధారంగా ఐక్యతను, సహకారాన్ని సాధించడానికి ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రులు, ఇతర కార్యవర్గ సభ్యులు చేసిన ప్రయత్నాలను భగ్నం చేసిందని విమర్శించింది.

ప్రధాన మంత్రిని పదవీచ్యుతి గావించి, ఆ స్థానంలో తమ సొంతవ్యక్తిని ప్రతిష్ఠించ జేసేందుకే శ్రీమతి ఇందిరాగాంధీని ప్రాథమిక సభ్యత్వంనుండి తొలగించాలని స్పష్టీకరించింది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ అత్యధిక మెజారిటీతో ఆమె నాయకత్వంపట్ల విశ్వాసం ప్రకటించినాయితే తమదారులు ప్రజాస్వామ్య బద్ధమైన తీర్పును తిరస్కరించి, ఆమె ఇక దానికి కాంగ్రెస్ ఇప్పుడు ప్రయత్నం సాగిస్తున్నదని ఆ తీర్మానం ప్రకటించింది.

అస్తిహక్కు రద్దుతో రాజ్యాంగ సవరణ

శ్రీ మోహన్ ధారియా డిమాండ్

అహ్మద్‌నగర్. (బొంబాయి). డిసెంబరు 27

ప్రాథమిక హక్కుల నుండి ఆస్తి హక్కును తొలగించడానికి రాజ్యాంగాన్ని సవరించాలని, దిగుమతి వాణిజ్యాన్ని వెంటనే జాతీయం చేయాలని, చట్టా వ్యాపారాన్ని, వ్యవసాయ వస్తువుల దొంగ నిల్వలను నిషేధించాలని ప్రముఖ యంగ్ టర్క్ నాయకుడు శ్రీ మోహన్‌ధారియా నేడు విషయ నిర్ణాయకసభలో చర్చలో పాల్గొంటూ ఆర్థిక విధానతీర్మానానికి సవరణ ప్రతిపాదించారు.

రాజ్యాంగంలో ఉపాధి సౌకర్యానికిగాని, మానవ విలువలకుగాని రక్షణ ఇవ్వలేదని శ్రీ ధారియా పేర్కొన్నారు. ఒక్క ఆస్తి హక్కును మాత్రమే రాజ్యాంగంలో రక్షణ ఇవ్వబడిందన్నారు.

రాజ్యాంగపరమైన ఆదేశాలను తక్షణం తొలగించకపోతే, ప్రభుత్వం తన సామాజిక ఆర్థిక కార్యక్రమాలను అమలు పరచలేదని శ్రీ మోహన్‌ధారియా అని ప్రాయపడ్డారు.

తాను ప్రతిపాదించిన సవరణకు పార్టీలో ఎక్కువమంది సభ్యుల మద్దతువుందని, కనుక కాంగ్రెసు నాయకత్వం దీనిని అంగీకరించాలని శ్రీ ధారియా డిమాండ్ చేశారు.

ఒకవేళ తాను ప్రతిపాదించిన సవరణ వల్ల వ్యవసాయ దాయం ప్రయోజనాలు దెబ్బతింటాయని నాయకత్వం భావిస్తే రాజ్యాంగం లోని 31 (ఎ) నిబంధనను సవరించాలని తాను ప్రత్యామ్నాయ పద్ధతిలో సూచించానని, దానివల్ల ఆస్తిహక్కు అంశా, వ్యవసాయం చేసే భూమి రూపేణా తొలగించబడుతుందని పేర్కొన్నారు.

ఎక్కువ వ్యవధి లేనందున, తాను ఈ విషయంలో లోతుగా వెళ్ళలేదని, ఏదైనా తన ప్రత్యామ్నాయ సూచనలను అంగీకరించినట్లయితే తాను కమిటీని కోరుతానని, ప్రాథమిక హక్కుల్ని సవరించడానికి పార్లమెంటుకు హక్కు వుండాలని వి. యస్. వి. సత్యమూర్తి శ్రీ నాథ్‌పాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన సవరణను అంగీకరించాలని శ్రీ ధారియా తెలియజేశారు.

శ్రీ బి. ఆర్. భగత్

విషయ నిర్ణాయక సభ తిరిగి నేటి మధ్యాహ్నం

(మిగతా 2 వ పేజీలో)

1970 లో మీ అదృష్టం

మీ కిష్టమైన పువ్వు పేరు తెలుపుతూ మీ చిరునామాతో ఒక కార్డు వ్రాయండి. రానున్న 12 నెలల్లో మీ వ్యాపారంలో లాభ నష్టాలు, ఉద్యోగంలో ప్రమోషన్‌లు ట్రాన్స్‌ఫర్‌లు, జననం వివాహాలు మొదలైన సమస్యలకు వాటికి సంబంధించిన అదృష్ట శక్తులు దారినుండివిరణ ఉపాయాలు తెలుపుతూ ఒక పార్సిలు రు. 1.25 లకు మాత్రమే (పోస్టేజీఅదనం) పంపబడును. ఒకసారి ప్రయత్నించి చూడండి.



PT. DEVDUTT SHASTRI
Raj Jyotishi (vav) P B. 86,
Jullundur City.

నక్సలైట్లను అణచే పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అత్యాచారాలు

నిష్పాక్షిక విచారణ జరపాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 27

నక్సలైట్లను అణచివేసే పేరుతో ఆంధ్ర ప్రదేశ్‌లో నాయుడు పోలీసుల అత్యాచారాలపై నిష్పాక్షిక దర్యాప్తును జరపవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నేడిక్కడ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రజలను పెంచుతూ కాల్చిన ఘటనలు, అలాంటి కాల్పులలో మృతిచెందినవారిని 'నక్సలైట్లుగా చిత్రీకరించిన' ఘటనలున్నాయని అయన తన ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర పోలీసులు, కేంద్ర రిజర్వు పోలీసులు అనేక మంది ఉగ్రవాదులను హత్య చేసిన, మహిళలను చెరచిన ఘటనలను అయన పేర్కొన్నారు.

నిర్బంధ కాండను ప్రతిఘటించవలసిందిగా ప్రజాతంత్ర శక్తులను అయన పిలుపు నిచ్చారు.

కేంద్ర రిజర్వు పోలీసులను, ఇతర సాయుధ పోలీసులను ఉపసంహరించాలని, కేంద్రం ఆలోచించవలసిందిగా శ్రీ నాగిరెడ్డి తదితరులైన మాజీ 'కర్నూల్ ఉద్యమ నేతలను ఉపసంహరించవలసిందిగా శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

పటిష్టవంతమైన కార్యక్రమాన్ని రూపొందించాలని అన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రయత్నం చేయాలని ఛాలెంజ్ (బొంబాయి) అన్నారు.

నిరుద్యోగులు సహకార సంఘాల ద్వారా నిత్యవసరవస్తువులను సరఫరా చేయాలని శ్రీ వి. బి. వైద్య (సుభాకాప్తి) అన్నారు

ప్రాథమికవర్గ సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతను యివ్వాలని శ్రీ స్టీఫెన్ (కేరళ) కోరారు.

నేటి నుంచి వైద్యోద్యోగుల నాయకుల నిరసన

హైదరాబాద్, డిసెంబరు 27

తీవ్రతరంగా చేపట్టబోవు ఉన్న వైద్యోద్యోగుల డిమాండ్ పరిష్కారానికి జరుగుతున్న జాప్యానికి నిరసనగా వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు కార్యాలయం యెదుట మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీయుతులు రామచంద్రయ్య, సుబ్రహ్మణ్యంలు రేపటి నుంచి నిరాహారదీక్ష ప్రారంభించనున్నారు.

త్రైవర్గకు సెలక్షన్‌గ్రేడ్ యివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1962 లోనే ఈ గ్రేడ్‌ను మంజూరుచేశారు, గాని యింతవరకు ఎలాంటి దర్యాప్తు తీసుకోనలేదు.

ప్రమోషన్ల విషయంలో యూనియన్ ఆఫీసు బేరర్లకు విషయత పైఖరి. దట్టపక్షపాతంగా సస్పెన్షన్లు, రికవరీలు, డాక్టరు అనిస్థెంట్ ప్రమోషన్ విషయంలో సీనియారిటీ నిబంధనలను ఉల్లంఘించడం, డాక్టరు అనిస్థెంటు ఉద్యోగాల్ని భర్తీ చేయకపోవడం, రిటైరైంది బదు ఇ.ఎస్.ఐ. ఉద్యోగుల స్థానంలో బోగస్ అభ్యర్థుల నియామకం, కాంపౌండర్లకు సెలక్షన్‌గ్రేడ్ పోస్టులను మంజూరుచేయడంలో తీవ్రాన్యాయం సమస్యలను పరిష్కరించడంలో జాప్యానికి నిరసనగా నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నారు.

పై సమస్య లన్నింటిపైన అనేకసార్లు అధికారుల వద్దకు యూనియన్ రాయబారం నడిపినప్పటికీ ఫలితంలేక పోయింది. పరిస్థితులు మొండి వైఖరి తీసుకు వచ్చింది. నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించడం యూనియన్ నాయకులు తెలిపారు.

A WINDOW ON THE SOVIET UNION

SUBSCRIPTION CAMPAIGN

GIFT
12-sheet multi-coloured Calendar 1970. 2 year and 3 year subscribers will receive in addition Calendar for 1971 and 1971, 1972 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

FOR NON-RECEIPT OF MAGAZINES OR ANY DISCREPANCY OR CHANGE OF ADDRESS WRITE TO THE AGENT CONCERNED

COMPETITION — 1970

	GIFT
Collectors of 50 to 250 subscribers	Russian Wooden Doll
Collectors of 251 to 400 subscribers	Alarm Clock
Collectors of 401 to 800 subscribers	Electric Shaver
Collectors of 801 to 1500 subscribers	Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers	Camera
Collectors of above 2500 subscribers	Transistor Radio

FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR
All the above collectors will receive, in addition, a Diary for 1970

Illustrated Monthly
1-Year 7.00, 2-Year 11.00, 3-Year 14.00
Weekly News magazine
1-Year 4.50, 2-Year 7.00, 3-Year 9.00
Cultural Monthly
1-Year 7.00, 2-Year 11.00, 3-Year 14.00
Monthly Magazine
1-Year 5.00, 2-Year 7.00, 3-Year 10.00
Political Weekly
1-Year 6.00, 2-Year 9.00, 3-Year 12.00
Foreign Affairs Monthly
1-Year 7.00, 2-Year 11.00, 3-Year 14.00
Screen Monthly
1-Year 8.00, 2-Year 12.00, 3-Year 16.00
Literary Monthly
1-Year 7.00, 2-Year 11.00, 3-Year 14.00
Sports Monthly
1-Year 4.00, 2-Year 6.00, 3-Year 8.00
1-Year 35.00, 2-Year 50.00, 3-Year 70.00
1-Year 4.00, 2-Year 6.00, 3-Year 8.00

SUBSCRIBE NOW

Visalaandhra Publishing House, ELURU ROAD CENTRE — VIJAYAWADA.
Visalaandhra Book House SULTAN BAZAR — HYDERABAD

విశాలాంధ్ర విద్యాన సమితి తరఫున (సెంట్రల్ అండ్ సర్క్యులర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : వేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4

(1 వ పేజీ తరువాయి)

జగ్‌జీవన్‌రామ్ అధ్యక్షోపన్యాసం

అనుకూలంగా పద్ధతులు చేసుకోవలసి వచ్చింది. ఈ పద్ధతులు లేకుండా జరుగ లేదు. ఇర్దరు అధ్యక్షులు రాజీనామాచేశారు.

నెహ్రూ తరువాత పద్ధతి అనుమానాస్పదం అయింది. పార్టీ అధ్యక్షునికి "తలుపుమార్చే" హోదా కల్పించబడింది. నాయకుడిని పార్లమెంటరీ పార్టీ ఎన్నుకునే ప్రజాస్వామ్య పద్ధతి అంతమైంది. నేను నియమ నిబంధనలను గురించి నొక్కి చెబుతున్నాను. వ్యక్తుల గురించిన ప్రస్తావనకాదు.

పార్టీలో ప్రజాస్వామ్య పద్ధతులు అంతరిస్తే దుష్పరిణామాలు దాపురిస్తాయని మాత్రమే నేను చెప్పదలచుకున్నాను.

ఈ మహాసభలో కాంగ్రెస్ లో నూతన అధ్యాయం ప్రారంభమౌతుంది. విప్లవం, మార్పు అనే ఆయుధంగా మారేందుకు అన్వేషణ సాగిస్తుంది

ప్రజాస్వామ్య, సోషలిజం, సెక్యులరిజం సాధనలో అడ్డుతగిలే మనదేశ చట్టం ఏదైనా వరే దానిని త్రక్కడం నెట్టడం గాని లేక తదనుగుణంగా సవరించడం గాని జరగాలి. కాంగ్రెసులోని ముఖ్య తత్వాలు అంతం కావాలి. మనలోని అభిప్రాయ భేదాలను, పర్షణలను మనం తొలగించుకుందాం.

ప్రస్తుత పరిస్థితి

గాంధీజీ బోధలు, నెహ్రూ ఆశయాలు లోగిన కాంగ్రెస్ మహాసభలు చేసిన తీర్మానాలు మనకు బాగా తెలుసును. ఈ 20 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత మనం ఎక్కడున్నాం? పారిశ్రామిక వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరిగినమాట వాస్తవమే. కాని సాంఘిక ఉద్రిక్తతలు, హింసాత్మక పద్ధతులు పెచ్చు పెరిగిపోయాయి. మతకల్లోలాలు తిరిగి తలెత్తాయి. ఒకవైపు కోటీశ్వరులు మరో వైపున దీనుకంటం తాండవిస్తోంది. ఫిలిప్సిన్ ప్రొఫెసర్ నన్ను ఒక విషయం అడిగాడు.

నాగరిక ప్రపంచం నూరు రూపాయలు ఖర్చు చేసే చోట పదిమంది ఉన్నారనీ. అదే సమయంలో అసంఖ్యాకులైన ప్రజలు చిరిగిపోయిన దుస్తుల్లో కనిపించారని అయన చెప్పాడు. ఇటువంటి స్థితికి దేశంలో విప్లవం ఎందుకు రాలేదని అయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

సంపద పెరిగిపోయిన మాట వాస్తవమే కాని మానవులు పతనమైపోయారు. గ్రామీణ ప్రాంతాలలో కోట్లాదిమంది. భూమిలేని కార్మికులు, చిన్నరైతులు, చేతివృత్తులవారు జాతీయ తలసరి ఆదాయమైన నాలో సగం. 300 లో సగంకన్నా కొద్దిగా ఎక్కువ మాత్రమే ఖర్చుచేసి జీవిస్తున్నారు. గుర్తింపు పొందిన పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కాజువల్ కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా వుంది.

వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధి సాధించాం. కాని దీనివల్ల తక్కువ ఆదాయం ఏర్పడుతుంది. యూనాను లాభపడలేదు. వ్యవసాయారిత కుటుంబాలలో 47 శాతం కుటుంబాలు ఒక ఎకరం భూమి చొప్పున మాత్రమేవుంది. 22 శాతం కుటుంబాలకు భూమిలేనేలేదు.

నూటికి నాలుగు శాతం సంఖ్యలో గల పెద్దభూస్వాములు మాత్రం సకలఅధికారాలు కలిగివుంది సౌకర్యాలు పొందుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగంవల్ల లభించే సాంకేతిక సాయం, వనరులు గ్రామీణ ప్రాంతాలలో సగంమంది దీనవదనాలు అందకుండా పోతున్నాయి.

మహాత్మాగాంధీ చెప్పినట్లు మనలను దాస్యంనాలో ఇరికించింది. బ్రిటిష్ తు పాలకులు కాదు, మనలోని లోపాలే. గ్రామీణ సామాజిక జీవితంలోని తీవ్ర అసమానతల్లనే తమ సమస్యలను హింసాత్మక విధానాలద్వారా తొలగించుకోవచ్చుననే నమ్మకం కొందరికి ఏర్పడుతున్నది.

కొన్నిదాన్యాపార సంస్థల చేతుల్లో ఆర్థికాధికారం కేంద్రీకరింప బడి ఉంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు గుర్తాధికారం అరికట్టబడనందువల్ల మనది "రెండు నాల్కలధోరణి" అని ప్రజలలో అనుమానాలు వ్యాపిస్తాయి. గుర్తాధికారాన్ని అరికట్టనిపక్షంలో సోషలిజానికి ముప్పు వస్తుంది.

కమ్యూనిజం అంటే మన మాజీ అనుచరులు చాలామంది హడలిపోయేవారు. కమ్యూనిజంకన్నా మత, కుల, ప్రాంతీయ, భాషా పరమైన ఉద్రిక్తతలను అంతమొందించటం ద్వారా దీనికి, అడ్డాకం. అనుకూలాలు. విడివాడ వైఖరులు విస్మరించ బడుతాయి. తద్వారా మహాత్మాగాంధీ ఆశించిన నూతన మానవుడు ఆవిర్భవిస్తాడు. ఈ మహత్తర కార్యసాధనకు ఎ. ఐ. సి. సి. లో నేను ఒక రాజకీయేతర విధానాన్ని ప్రారంభించదలచుకున్నాను.

ప్రాంతీయ భావం అభివృద్ధితోపాటు జాతీయ భావనా హిందీ అభివృద్ధి జరగాలని మహాత్మాగాంధీ ఆశించారు. దురదృష్టకరమైన విషయమేమిటంటే ఇరువురి సమస్యలతో ఈ సమస్యను మిళితం చేయటంవల్ల గందరగోళం ఏర్పడింది. త్రిభాషా సూత్రాన్ని ఆమోదించి అధికారభాషా చట్టాన్ని సవరించిన తరువాత అనుమానాలు తొలగిపోయినందుకు నేనుసంతోషిస్తున్నాను.

పరిపాలనా రంగంలో కొన్ని మార్పులు వచ్చినప్పటికీ బ్రిటిష్ కాలంనాటి మూల విధానాలలో మార్పురాలేదు. అందువల్ల పరిపాలనా పద్ధతుల్లోనూ, నియమ నిబంధనల్లోనూ, రిక్రూట్ మెంటు విధానాల్లోనూ ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంకు అనుగుణంగా మార్పులరగాలి.

ప్రభుత్వ-ప్రైవేటు రంగాలు

గుర్తాధికారం పెరిగిపోతున్నది. డబ్బు సంచులు రాజకీయ ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. ప్రైవేటురంగానికి కల్పించిన అవకాశాలు ప్రజాసేవ కమిత్తమేనని, జాతీయ లక్ష్యాలను దెబ్బతీసేందుకు కాదని ప్రభుత్వం నిస్పష్టంగా ప్రకటించవలసిన సమయం ఆసన్నమైంది.

దీనిని సరిచేసేందుకు ప్రభుత్వ రంగాన్ని విస్తృత పరచాలి. దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలి. వినియోగ వస్తువులను క్రమబద్ధం చేస్తూ కంట్రోలు విధించాలి. విలాస వస్తువుల ఉత్పత్తి. ఎగుమతులకు మాత్రమే పరిమితం చేయాలి. వీటిని దేశంలో వినియోగానికి వచ్చిన పక్షంలో ఎక్కువ పన్నులు వేయాలి

ప్రాంతీయ అసమానతలను తొలగించే విధంగా ప్రభుత్వ రంగంలో ఆయా ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పాలి.

పారిశ్రామిక రంగంలో యాజమాన్య కార్మిక సంబంధాలను పునఃపరిశీలించాలి. పారిశ్రామిక ఉత్పత్తిని త్వరిత పరచేందుకు మేనేజ్ మెంటులో కార్మికులకు ప్రాతినిధ్యం వుండాలి.

విద్యాధికుల నిరుద్యోగం

విద్యాధికుల్లో నిరుద్యోగం అవధులు దాటిపోయింది. ప్రస్తుతమున్న సాంకేతిక నిపుణులకుకూడా ఉద్యోగావకాశాలు కల్పించే స్థితిలో మన ఆర్థిక వ్యవస్థ లేదు. అందువల్ల యువజనులలో అశాంతి, ప్రకోప భావం బయలుదేరింది. విద్యావిధానం, ఎక్కువ జనాభా గల రెండు రాష్ట్రాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డం దీని ప్రభావమే.

ఇందుకు విద్యా సంస్కరణలతోపాటు నిరుద్యోగులకు సహకార రంగంలోనూ, స్వయం వృత్తి దారులుగా చేయటంద్వారానూ సాధ్యమైనన్ని ఉపాధి సౌకర్యాలు కల్పించాలి.

షెడ్యూల్డు కులాలు

గ్రామీణ ప్రాంతాల్లో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులవారిపై అగ్రకులాలవారి అణచివేత విధానాలు కొనసాగుతున్నాయి అగ్రకులాలవారి మన స్తత్వంలో మార్పు రాలేదు. అభ్యుదయవాదులుగా చలామణి అవుతున్నవారిలో కూడా యిదే పైకారి ధోరణి కనబడుతున్నది. ఈ తరగతులవారికి మరో పది సంవత్సరాలపాటుకానీ పార్లమెంటులోనూ రిజర్వేషన్లు తీసుకున్న తర్వ పరిమితిపరచి వెనుకటి నుండి చదువరర్యాలు యాంత్రా తీసుకోవలసి వుంది.

షెడ్యూల్డుకులాలవారికి వేరుగా కాలనీలు ఏర్పరచడమూడదు. ఇతర వర్గాలవారితో కలిసి మెలిసి జీవించేవిధంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఈ నిర్మాణాలు జరిగాలి.

వీరికి ఉదాహరణగా స్టైపెండులు, సాంకేతిక విద్యలో ప్రోత్సాహం, సర్వీసులలోతగిన ప్రాతినిధ్యం వుండాలి.

మారీచలన ప్రాంతాలలో ప్రవేశపెట్టిన ప్రజాస్వామ్య సంస్థలన్నీ బాలవరకు కూరిపోయాయి. మనదేశంలో అవి నడిచేటంగా పని చేస్తున్నాయి. వీటినింకా పటిష్టవంతం చేయాలి.

పార్టీ నిర్మాణం

పార్టీ విధానాలను, పథకాలను అమలు పెట్టేందుకు, ప్రభుత్వ యంత్రాంగానికి మద్దతుగా సుశిక్షితులైన కార్యకర్తల అవసరం వుంది. పేదలందరికీ పనికి మాత్రమే కాకుండా నిర్మాణాత్మకమైన, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పార్టీ కార్యకర్తల నిహ అవసరం.

ఇందుకు కాంగ్రెస్ సభ్యులు ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజం సిద్ధాంతాలను జీర్ణించుకోవాలి.

కొత్త ఆలోచనకు స్థానం యిచ్చేవిధంగా సాంఘిక వ్యవస్థమారాలి. సమర్థవంతమైన సాంఘిక మార్పుతెచ్చే ఆయుధంగా సంస్థను మార్చినపుడే కొత్త పథకాలు అమలు, సాంఘిక మార్పుసాధనమౌతుంది కాంగ్రెస్ సభ్యులంతా సోషలిజాన్నిగురించి మాట్లాడుతూ దాని విధానాలను అమలుపెట్టేసందర్భంలో నిర్మాణాత్మకమైన జరగుతున్నది. ఈ వైరుధ్యాలను తొలగించేందుకు సత్వర సమర్థవంతమైన చర్య తీసుకునే సమయం ఆసన్నమైంది.

సోషలిజం లాభాలను పొందేందుకు సహజంగా ఉద్యమాల అగ్రభాగాన నిలిచే సంఘంలోని పెద్ద వర్గాన్ని కాంగ్రెసులోకి తీసుకోలేదు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులు, మైనారిటీవర్గాలను అత్యధిక సంఖ్యలో సంస్థలో చేర్చుకోవాలి.

అనుభవాన్ని దానికన్న ఎక్కువగా సమయస్ఫూర్తిని నమ్మాను. కాంగ్రెస్ సంస్థపరిధిని, మీకు తెలిసిన చాలా విషయాలను నేను తిరిగి చెప్పాను. ప్రాథమిక సమస్యలు చాలా ప్రస్తావించాను. ప్రస్తుతం తీవ్ర సంక్షోభంగా కనబడుతున్న పరిస్థితిని ఉల్లంఘించి అభివృద్ధిస్తుందని మీకు నమ్మకం వుంది. పరిశీలన మనకు గొప్ప అవకాశం యిచ్చింది తీవ్రవాదులు, పరిశీలివృద్ధి నిరోధకులు గందరగోళ ప్రజాస్వామ్యం, మార్పు మన మొక్కరమే నిలదొక్కుం. ప్రజల్లో లోపం లేదు. వారు త్వరత్వరగా ముందుకు సాగదలచారు. ప్రజల మద్దతు మనకుంది. ప్రజాస్వామ్యం, సోషలిజానికి మనం పునరంకితమౌదాం. ఈ కార్యం మహత్తరమైనది, కష్టతరమైనది అయినప్పటికీ కచ్చితంగా విజయవంతంగా ఎదుర్కొంటామనే నమ్మకం నాకు వున్నది.

మా పట్ల ప్రేమానురాగాలు ప్రకటించిన బొంబాయి పట్టణానికి కృతజ్ఞతలు తెలుపవలసివుంది ఈ సమావేశాన్ని జయప్రదం గావించేందుకు కృషి చేసిన మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అభ్యర్థనమానికి, బొంబాయి కాంగ్రెస్ కమిటీకి, బొంబాయి పట్టణవాసులకు ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

★ నక్షత్రం బ్రాండు

సల్ఫరు పౌడి-గంధకం పౌడి

క్వారీలకు, పంటల తెగుళ్ళకు ఉపయోగము

మిరప, పుగాకు, వేరుశనగ, ప్రత్తి, ధనియాలు, కూరలు, నారింజ, మామిడిమీద వాడవచ్చును.

4 నక్షత్రములు రకము

5 నక్షత్రములు రకము

I.A.&I.C.

ఐ ఎ & ఐ సి ప్రైవేటు లి., బొంబాయి

వారిచే, జర్మనీలో తయారైన ఫ్యాక్టరీతో మనదేశములో ప్రథమముగా గవర్నమెంటు లైసెన్సు పొంది, తయారైన నాణ్యమైన సరుకు.

ఏజెంట్లు :

Phone : 3197
గ్రామ్ : అలారం

అలపాటి రామమూర్తి అండ్ కంపెనీ,

పట్నం బజారు, గుంటూరు-3. * హార్డువేర్ మార్కెట్, విజయవాడ-1.

భగీరథునితో పనిలేదు!

గంగకోసం భగీరథులవసరం లేదు. భగీరథ ప్రయత్నాలు అక్కరలేదు. పాతాళగంగను సైతం పైకి తోడితెస్తుంది శారదా డీసెలుఇంజిను పంపుసెట్టు.

* పంపులు * హల్లర్లు
* చెరకు గానుగలు * పిండిమిల్లులకు

నాలుగురకాల వ్యవసాయపనులకు నాణ్యంగా పనిచేసే దృఢమైన ఇంజిను.

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో తయారైన తొలి డీసెలు ఇంజిను

నేషనల్ టెస్టుహౌస్ కలకత్తాలో విజయవంతంగా టెస్టుచేయబడినది

శారదా

డీసెలు ఇంజిన్

5 హెచ్. పి
1500 ఆర్. పి. ఎమ్



తయారుచేయువారు :

శారదా ఇంజనీరింగు కంపెనీ

B-6 & 7, ఇండస్ట్రియల్ ఎస్టేటు, మోలా

హైదరాబాదు-40

కోస్తా మరియు రాయలసీమ జిల్లాలలో మా ప్రతినిధులు లేని ప్రాంతాలనుండి డీలర్ షిప్‌ల వివరాలకు వ్రాయండి.

వెలువడుతోంది

విశాలాంధ్ర రాజకీయ వారపత్రిక 1970 జనవరి 26 నుండి

అధిక పంటలకు శుభారంభం

సుఫల

20:20:0
18:18:9 15:15:15





మీ పైర్లకు మంచి పునాదినీయండి. వాట్లకుముందె సుఫలనువేస్తే అది భూసారాన్ని పెంచుతుంది. వేళ్ళు, కాండం జవసత్వములతో పెరిగేట్లుచేస్తుంది. "పైరు పెరిగే దశలోకూడా సుఫలను వాడండి. కాని పైరు వేయటానికి ముందె సుఫలను వేయటం అత్యవసరం మీకు పసిడిపంటలు కావాలంటే నేలలో సుఫలను వేయటంతోనే అధిక దిగుబడుల సాధన ప్రారంభమవుతుందని మరువకండి. మీ దగ్గర్లోవున్న యఫ్.సి.ఐ డీలరును కలుసుకొండి

సుఫలా

ఏరియా ఆఫీస్ | ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ట్రాంబే యూనిట్

5-10-173, ఫతేమైదాన్ రోడ్డు, హైదరాబాదు ఫోన్: 37616

గ్రామీణ లఘు పారిశ్రామిక కేంద్రాలకు ధన సహాయం చేయటం కోసం స్టేట్ బ్యాంక్ నూతన బృహత్తర పథకం





చిన్న తరగతి వ్యక్తుల కోసం ఈ పథకం ఉద్దేశింపబడింది. గ్రామీణ పారిశ్రామిక వ్యవస్థల ప్రాంతాలలో చిన్న పారిశ్రామిక కేంద్రం నెలకొల్పుకొనటం కోసం, ఈ పథకం క్రింద, వారికి రు. 5,000/- వరకు ధన సహాయం లభించగలదు. సులువైన పద్ధతిలో ఋణాలు లభిస్తాయి. వడ్డీ వసూళ్లు మిక్కిలి సరళమైనవి.
వివరాల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక దాని అనుబంధపు బ్యాంకుల యొక్క ఏ ఆఫీసులలో నైనా విచారించండి

స్టేట్ బ్యాంక్
మిక్కిలి చిన్నవారికి కూడ సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్